విశాలాంధ్ర కృష్ణా జిల్లా

12న మచిలీపట్నం ఎస్ఎస్ఆర్‌లో జాబ్ మేళా

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు ఈ నెల 12వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటలకు మచిలీపట్నం లోని ఎస్ఎస్ఆర్‌డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ తెలిపారు. దీనికి సంబంధించి గోడపత్రికను జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ కలెక్టరేట్ లోని వారి చాంబర్ నందు ఆవిష్కరించారు. ఈ జాబ్ మేళాలో దక్కన్ ఫైన్ కెమికల్స్ ఇండియా లిమిటెడ్, జాయ్‌లుకాస్ జ్యూవెలరదీ, యాక్సిస్ బ్యాంక్, టాటా ఎలక్ట్రానిక్స్ ప్రై. లి., క్వెస్ కార్ప్ లి., గోల్డ్ ప్రిన్స్ జ్యూవెల్ ఇండస్ట్రీ ఇండియా, రిలయన్స్ డిజిటల్, బెటర్ కాస్టింగ్స్ జస్ట్ దయల్ లిమిటెడ్, అపోలో ఫార్మాసి, మోహనం స్పింటెక్స్ ఇండియా ప్రై.లి..అమర రాజాగ్రూప్ వంటి ప్రముఖ కంపెనీల వారు పాల్గొంటున్నారని, ఉపాధి అధికారి, డిజిగ్నేటెడ్ ఆఫీసర్ డి. విక్టర్ బాబు మరియు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డా. పి. నరేష్ కుమార్ తెలిపారు. ఈ కంపెనీల్లో ని ఉద్యోగాలకు టెన్త్, ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ, ఫార్మసి పూర్తి చేసిన 18 నుంచి 35 సంవత్సరాల లోపు యువత అర్హులని, ఎంపికైన వారికి వేతనం, ఇతర సౌకర్యాలతో కూడిన ఉద్యోగావకాశాలు కలవని, ఈ నెల 12న నిర్వహించబోయే జాబ్ మేళాకు హాజరైన అభ్యర్థులకు ఇంటర్వ్యూలతో సదరు ఉద్యోగాలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఆసక్తిగల, తగిన అర్హతలు గల అభ్యర్థులు ముందుగా తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు. వివరాలకు 9966489796, 6300618985, 9989519495 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

ఆహార సరఫరాలో లోపాలుంటే చర్యలు

రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు కృష్ణ కిరణ్

విశాలాంధ్ర-అవనిగడ్డ : ప్రభుత్వ సంస్థల్లో ఆహార సంఫరాలో ఉన్న లోపాలను గుర్తించి సరిచేయడమే లక్ష్యంగా జిల్లాల వారీగా పర్యటనలు చేస్తున్నామని, రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు జక్కంపూడి కృష్ణ కిరణ్ తెలిపారు. కృష్ణా జిల్లాలో రెండు రోజుల పర్యటనలో భాగంగా రెండో రోజు అవనిగడ్డ నియోజకవర్గంలో పర్యటించి మోపిదేవి మండలంలోని అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ చౌక దుకాణాలను తనిఖీ చేసి స్టాక్ వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా చౌకదుకాణ డీలర్లు ఎంఎల్ఎస్ పాయింట్ నుంచి తూకం వేయకుండా సరుకులు ఇస్తున్నారని లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయగా, ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్, సంయుక్త కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. మోపిదేవి ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం అవనిగడ్డలోని అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను తనిఖీ చేసి మధ్యాహ్న భోజన పథకంలో అందుతున్న ఆహార నాణ్యతపై వివరాలు సేకరించారు. పులిగడ్డలోని గురుకుల పాఠశాల సందర్శనలో సుమారు 90 శాతం మంది విద్యార్థులు తమకు సరైన ఆహారం అందడం లేదని, మజ్జిగ నీళ్లుగా ఉంటుందని, పులిహోర సరిగా లేదని, అన్నం వడకడం లేదని లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయగా, దీనిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నాగాయలంకలోని ఎంఎల్ఎస్ పాయింట్‌ను తనిఖీ చేసి వివిధ ప్రాంతాలకు సరఫరా అవుతున్న నిత్యావసరాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో బాలామృతం, పాలు, గుడ్లు నాలుగు రోజులుగా లేవని గుర్తించి, వెంటనే సరుకులు పంపించాలని అధికారులకు ఆదేశించామని తెలిపారు. కొంతమంది అంగన్వాడీ కార్యకర్తలు విధులు సరిగా నిర్వహించకపోవడంతో షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు వెల్లడించారు. నాలుగు మండలాలకు ఒకటే ఎంఎల్ఎస్ పాయింట్ ఉండటం వల్ల తూకాల్లో వ్యత్యాసాలు వస్తున్నాయని, ఈ సమస్యను కలెక్టర్‌కు నివేదించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. మోపిదేవి మండలంలోని రెండు అంగన్వాడీ కేంద్రాలకు పాలు, గుడ్లు సరఫరా కాకపోవడంతో అక్కడి ఇద్దరు అంగన్వాడీ కార్యకర్తలకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ ప్రసన్న విశ్వనాథ, తూనికలు కొలతల అధికారి ఈశ్వరరావు, ఉప విద్యాధికారి శేఖర్ సింగ్, సీఎస్‌డీటీలు కొడాలి శ్రీనివాసరావు, కాశీం బాబు, ఎంఈవోలు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ కార్యకర్త మృతి

విశాలాంధ్ర-మోపిదేవి : మోపిదేవి గ్రామపంచాయతీ పరిధిలోని గంజివానిపాలెం గ్రామంలో దొవారి సుబ్బారావు(85) అనారోగ్యంతో మంగళవారం ఇంటి వద్ద మృతిచెందారు. ఈయనకు ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు. విషయం తెలుసుకున్న సీపీఐ దివి కార్యవర్గ సభ్యులు రావి ప్రభుప్రసాద్(భుట్టో), సీపీఐ రైతు సంఘం సభ్యులు బండి రామకృష్ణ సీపీఐ నాయకులు కొలుసు వెంకటేశ్వరరావు ఆయన మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ దొవారి సుబ్బారావు పార్టీలో చురుకైన పాత్ర పోషించేవాడని చల్లపల్లి జమిందార్ భూ పోరాటంలో సీపీఐ సీనియర్ నాయకులు కంఠంనేని అచ్యుతరామయ్యతో కలిసి భూ పోరాటంలో పాల్గొన్నాడని వారు తెలిపారు.

అన్నదమ్ములపై కత్తితో దాడి

విశాలాంధ్ర-కృత్తివెన్ను : అన్నదమ్ములపై దాడి చేసిన కేసులో ముగ్గురు ముద్దాయిలకు బంటుమిల్లి కోర్టు రిమాండ్ విధించినట్లు ఎస్ఐ ఏ పైడిబాబు బుధవారం విలేకరులకు తెలిపారు. రామాపురం గ్రామానికి చెందిన తుమ్ము వీరాంజనేయులు అతని ఇద్దరు కుమారులు కలిసి ఇదే గ్రామానికి చెందిన తమ్ము రామకృష్ణ, తమ్ముడు నరసింహారావులపై కత్తులతో దాడి చేసి గాయపరిచినట్లు ఎస్ఐ తెలిపారు. గాయాలైన బాధితులను చికిత్స నిమిత్తం బందరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ వివరించారు. తల్లికి చెందిన ఆస్తి తగాదా విషయంలో వీరాంజనేయులు అతని కుమారులు కలిసి వీరాంజనేయులు సోదరులపై దాడి చేసినట్లు తెలిపారు. దాడిచేసిన వారిని అరెస్టు చేసి బంటుమిల్లి కోర్టులో హాజరుపరచగా కోర్టు వారు ముద్దాలకు రిమాండ్ విధించినట్లు ఎస్ఐ తెలిపారు. కేసును దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

పౌష్టికాహారం పంపిణీ

విశాలాంధ్ర, కూచిపూడి : జాతీయ పతాక రూపశిల్పి పింగళివెంకయ్య జన్మస్థలమైన మొవ్వ మండలంభట్లపెనుమర్రు గ్రామంలో నూతనముగా గ్రామస్తులు చలసాని బలరామయ్య స్థాపించిన "పింగళి వెంకయ్య రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్"తో 16 మంది బాలింతలకు, 84 మంది ఆరు సంవత్సరాలలోపు బాలబాలికలకు పౌష్టికాహారం ఇచ్చారు. ట్రస్ట్ సి.ఈ.ఓడాక్టర్ తలశిల.మల్లిఖార్జున వర ప్రసాదరావు మాట్లాడుతూ గ్రామంలో అందరికీ ప్రతిరోజు పౌష్టికాహారం అందించడం తో పాటు బాలబాలికలు ఉన్నతులుగాఎదిగేందుకు అవసరమైన సహాయ సహకారాలు ట్రస్ట్ ద్వారా చేపడతామని వివరిస్తూవారికి ఉపాధి అవకాశాలు పెంపుదలకు అవసరమైన నైపుణ్యాల అభివృద్ధికి శిక్షణను సైతం అందించటమే ట్రస్ట్ చైర్మెన్ చలసాని బలరామయ్య ఆశయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మట్టా ఇందిర మండల పరిషత్ అధ్యక్షురాలు కొండేటి.ఇందిర చందు దంపతులు, పంచాయతీ కార్యదర్శి వి.ప్రభు కుమార్, ట్రస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ వెంటనే అమలు చేయాలి

ధర్నా చౌక్‌లో ధర్నా చేస్తున్న సీపీఐ, రైతుసంఘం నాయకులు

కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : ధాన్యం, పత్తి, మొక్కజొన్న, అరటి తదితర పంటలకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతోపాటు రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ప్రకటించి కొనుగోలు చేయాలని, భూమిలేని కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకాన్ని వెంటనే అమలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతూ బుధవారం మచిలీపట్నం కలెక్టరేట్ ధర్నా చౌక్ వద్ద రైతు సంఘాలు, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి అద్దాడ ప్రసాద్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. రైతు సంఘం కృష్ణాజిల్లా గౌరవ అధ్యక్షులు వెంగలపూడి ఆజాద్ మాట్లాడుతూ ఈ ఖరీఫ్‌లో 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని ప్రభుత్వం తెలిపిందని, 6 కోట్లు 70 లక్షల గోనే సంచులు రైతులకు అందుబాటులో ఉంచుతామని, కనీసం గోనే సంచులు ఈ ప్రభుత్వం రైతులకు అందించలేక పోతుందని అన్నారు. జిల్లా కలెక్టర్ బాలాజీకి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, రైతు సంఘం సంయుక్త ఆధ్వర్యంలో డిసెంబర్ 10న రాష్ట్రవ్యాపితంగా రైతుల సమస్యల పరిష్కారానికై ధాన్యం, అరటి, మొక్కజొన్న పంటలకు మద్దతు ధర ప్రకారం కొనుగోలు చేయాలని, అప్పులో ఉన్న రైతాంగానికి రుణమాఫీ చేయాలని. కోరారు. ఈ కార్యక్రమంలో కాట్రగడ్డ రామచంద్రజోషి, సిహెచ్ వెంకటేశ్వరరావు. కట్టవరపు బెనర్జీ, వెంగలపూడి శివయ్య. పి ప్రభాకర్‌రావు. లింగం ఫిలిప్, ఒంటిపులి లక్ష్మణరావు. మోదుమూడి రామారావు, తుమ్మ చిన్న కొండయ్య. వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కూచిపూడి నాట్యంలో శిక్షణ

విశాలాంధ్ర-కూచిపూడి: శ్రీ సిద్దేంద్ర జెడ్పీ ఓరియంటల్ హైస్కూల్ విద్యార్థినులకు విద్య, శాస్త్రీయ కళలపై ఆసక్తిని పెంపొందించేందుకు కూచిపూడి నాట్యాన్ని అందించాలనే తపనతో ఆరు నుంచి 9వ తరగతి వరకుచదువుతున్న విద్యార్థినులు 40 మందికి నేర్పిస్తున్నారు. చదువుతోపాటు కళల పట్ల కూడా అభిరుచిని పెంపొందించాలని సత్సంకల్పంతోవిద్యార్థినిలకు నేర్పిస్తున్నట్లు హెచ్ఎం అమిరెడ్డి అనుపల్లవి భువనేశ్వరి బుధవారం విలేకరులకు తెలిపారు. కూచిపూడినాట్యకళను ప్రోత్సహించాలనేఉద్దేశంతో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం శ్రీనివాసరావు మరియు వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ చింతా రవి బాలకృష్ణ, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఏలేశ్వరపుశ్రీనివాసులు సహకారంతో విద్యార్థులకు కూచిపూడి నాట్యాన్ని నేర్పించడానికి అంగీకరించిన కళాపీఠం అధ్యాపక బృందానికిపాఠశాల యాజమాన్యం ధన్యవాదాలు తెలిపారు.

ప్రజలపై నిబద్ధత ప్రభుత్వ బాధ్యత : ఎమ్మెల్యే బోడే ప్రసాద్

విశాలాంధ్ర -పెనమలూరు : ప్రజలపై నిబద్ధత కూటమి ప్రభుత్వ

బాధ్యత అని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ అన్నారు. ప్రజలందరికీ ఇళ్ల లబ్ధిదారులకు బుధవారం అనుమతి పత్రాలను ఎంఎల్యే అందజేశారు. ఈ సందర్భంగా బోడే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రజలందరికీ ఇళ్లు అందించాలని రూ.2.50 లక్షల చొప్పున పూర్తి సబ్సిడీతో నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. తాడిగడప మున్సిపాలిటీ పరిధిలో 432 మంది ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఓబీసీ వర్గాలకు చెందిన ఆర్థికంగా బలహీన వర్గ ప్రజల ఇంటి నిర్మాణం కొరకు కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో మంజూరు అయిన పూర్తి సబ్సిడీ కలిగిన ధృవపత్రాలను నేరుగా అందించడం సంతోషముగా ఉందని తెలిపారు. లబ్ధిదారులకు ఇంటి నిర్మాణం విషయంలో దశల వారీగా పునాది సమయంలో, స్లాబ్ పూర్తి చేసే సమయానికి రూ.2.50 లక్షలు అందించడం జరుగుతుందని, ఇప్పుడు మంజూరు అయిన 432 మంది లబ్ధిదారుల వివరాలు సాంకేతింగా కేంద్ర రాష్ట్ర గృహనిర్మాణ శాఖలో ఖచ్చితమైనదిగా నమోదు అవుతుందని, ఒకవేళ ప్రస్తుతం మంజూరు అయిన లబ్ధిదారులు ఎవరైనా గృహనిర్మాణం చేపట్టకపోతే, రాబోయే రోజుల్లో మరోసారి ఇంటి నిర్మాణం కొరకు నగదు మంజూరులో సాంకేతిక ఇబ్బందులు వస్తాయని, అనవసరమైన ఇబ్బందులు రాకుండా ప్రస్తుత అవకాశాన్ని ఉపయోగించుకోవా లని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాలలు ప్రైవేట్ పరం దుర్మార్గం

మాజీ మంత్రి కొడాలి నాని

విశాలాంధ్ర-గుడివాడ : మెడికల్ కళాశాల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైసిపి కోటి సంతకాలను జిల్లా కార్యాలయం పంపుతున్న వాహనానికి జెండా ఊపి ప్రారంభించిన మాజీ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని). బుధవారం స్థానిక లింగవరంలోని కే కన్వెన్షన్‌లో మాజీ మంత్రి కొడాలి నాని మెడికల్ కాలేజీ ల ప్రైవేటీక రణపై వైయస్ జగన్మోహన్‌రెడ్డి తలపెట్టిన కోటి సంతకాల వాహనాలకు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ముఖ్యమంత్రి చంద్రబాబు, కూటమి ప్రభుత్వం ప్రైవేట్ పరం చేయాలని చూడటం దుర్మార్గమైన చర్య అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, పట్టణ అధ్యక్షులు గొర్ల శీను, పాలేటి చంటి, జిల్లా అధికార ప్రతినిధి ఎం.వి నారాయణరెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి మెండాకిరణ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మట్ట జాన్‌విక్టర్, మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ ఖాసిం, యువజన విభాగం అధ్యక్షులు మెరుగు మాల కాళీ, ఎంపీపీ పెయ్యల ఆదాము, గోళ్ళ రామకృష్ణ, తోట నాగరాజు, కందుల నాగరాజు, బాజీ, అద్దెపల్లి పురుషోత్తం, షేక్ సయ్యద్, అల్లం రామ్మోహన్, దుద్దు చిన్న, జ్యోతుల సత్యవేణి, మాదాసు వెంకటలక్ష్మి, తదితరులు, పాల్గొన్నారు.

21న పల్స్ పోలియో

విశాలాంధ్ర-బంటుమిల్లి :- పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిద్దామని బంటుమిల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి పవన్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ నెల 21న పల్స్ పోలియోలో బాగంగా బుధవారం స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో అంగన్వాడీ, ఆశ, వైద్య సిబ్బందికి పల్స్ పోలియోపై వైద్యాధికారి పవన్ కుమార్, సిడిపిఓ ఎం సముద్రవేణి అధ్యక్షతన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

విద్యార్థులకు బహుమతులు

విశాలాంధ్ర -పెనమలూరు : దాతల దాతృత్వంనకు విద్యార్థుల విజయం తోడవ్వాలని దాతల ఆనందానికి అవధులు ఉండవని రాష్ట్ర గౌడ వెల్ఫేర్ & డవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి శివరాం ప్రసాద్ అన్నారు. యనమలకుదురు జిల్లా పరిషత్ హైస్కూల్లో హెచ్ఎం ఆధ్వర్యంలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా శొంఠి శివరాం ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులలో విద్య పట్ల ఆసక్తిని, విజ్ఞానాన్ని పెంచేందుకు కృషి చేస్తున్న ఉపాధ్యాయులకు, తోటి దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా 2024- 25 లో పదవ తరగతి చదివిన మెరిట్ విద్యార్థులకు నగదు బహుమతులను అందజేశారు. ప్రస్తుతం 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు 15 మంది రాష్ట్రస్థాయి ఆటల పోటీలో 15 బహుమతులు గెలుచుకోవడం జరిగిందని, వారందరినీ సన్మానించి, వారికి బహుమతులు స్థానిక దాతలు సహాయంతో నగదును అందజేశారు. ఈ యేడాది 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు మెటీరియల్స్ ను స్థానిక దాతల సహాయంతో అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కె.శిరీష, దాతలు కె. మల్లేశ్వరరావు (ఎస్ టి ఓ విజయవాడ), వై శ్రీను (మాజీ హెడ్మాస్టర్), డి శ్రీను (పెండ్యాల), జే రామచంద్రరావు (పిడి), కె.దేవి(ఎస్ ఎం సి చైర్మన్), నీలం వెంకటేశ్వరరావు (ఓరియంటెడ్ ఇన్సూరెన్స్ బ్యాంకు మేనేజర్), కుమార్ విజయవాడ (ఎస్ టి ఓ), ఎస్ భోజయ్య (ఎస్ ఎ బి ఎస్ స్టాఫ్ సెక్రెటరీ),జి గంగాధర్ ఎస్ ఏ పి ఎస్ మరియు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు చిర్రాపూరి శేషు, ఎడ్లపల్లి సురేష్, సత్య, ఏడుకొండలు, బలగం కొండ తదితరులు పాల్గొన్నారు.

కోసూరులో రోడ్డు పనులు

విశాలాంధ్ర-కూచిపూడి: పామర్రు నియోజకవర్గంలోని మొవ్వ మండలంలో కోసూరునుంచి పెదముత్తేవిమీదుగా కొండవరం వరకు వెళ్లే రహదారి పనులు బుధవారం ప్రారంభించారు. దీనితోసుమారు గత దశాబ్ద కాలంగా శిధిలమైన ఈ రహదారిపై రాకపోకలకు పడే ఇబ్బందులుతొలగేందుకు అవకాశం లభించింది. పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా చొరవతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ లింగమనేని రామలింగేశ్వర రావు నూతన రోడ్డు ఏర్పాటుకు బుధవారం భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. కోసూరు నుంచి కొండవరం వరకుగల5.2కిలోమీటర్లనిడివి రహదారికి2025-26 ఆర్థిక సంవత్సరానికి నాబార్డు నిధులు రూ. 2.50 కోట్లు మంజూరు కాగా ఆర్అండ్‌బి అధికారుల పర్యవేక్షణలో కోసూరు క్షత్రియ రామాలయం వద్ద లింగమనేని రామలింగేశ్వరరావు బృందం కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. కాగా కొండవరంవద్ద సుమారురెండు నెలల క్రితం పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు ఈ రహదారికి శంకుస్థాపన చేశారు. టెండర్లు ఖరారైన అనంతరం కాంట్రాక్టర్ పర్యవేక్షణలో మొదలుపెట్టినఈ రహదారి అభివృద్ధిలో గ్రామ తెలుగుదేశం అధ్యక్షులు దేవినేని రమేష్, పిఎసిఎస్ అధ్యక్షుడుదళపతిరావు సురేష్ రాజు,తుమ్మలరాజాబాబు, పాగోలు రమేష్,తదితరులు పాల్గొన్నారు. ఆర్ అండ్ బి ఏఈ పి .సురేష్ పర్యవేక్షణలో వర్క్ ఇన్స్పెక్టర్ కృపానందం నిర్వహిస్తున్న పనులు పరిశీలిస్తున్నారు.

కోటి సంతకాల సేకరణలో సింహాద్రి

విశాలాంధ్ర-అవనిగడ్డ : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది, ఈ కార్యక్రమంలో భాగంగ బుధవారం మోపిదేవి మండలం, మోపిదేవి ప్రధాన సెంటర్ నందు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పీపీపీ విధానాన్ని తీసుకొచ్చి పేద విద్యార్థులకు వైద్యవిద్య దూరం చేస్తుందని, ప్రజలకు వివరిస్తూ ప్రతి ఒక్కరి దగ్గరికి వెళ్లి సంతకాలు సేకరించిన అవనిగడ్డ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, రాష్ట్ర రైతు విభాగం రీజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ సింహాద్రి రమేష్ బాబు , మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణ విధానాన్ని ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని స్వచ్ఛందంగా ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ దుర్మార్గపు చర్యకు వ్యతిరేకంగా సంతకాలు చేస్తున్నారని సింహాద్రి రమేష్ బాబు గారు అన్నారు. ఈ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో మోపిదేవి మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గరికపాటి వెంకటేశ్వరరావు(బుల్లి), ఎస్సి సెల్ అధ్యక్షులు చోడబత్తిన పూర్ణచంద్రరావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగం జగదీష్ కుమార్, బందారి సూరిబాబు,, గొరిపర్తి రవికాంత్ యాదవ్, గొరిపర్తి గోవిందరాజులు, , కోసూరు వెంకటేశ్వరరావు, ఆది రాంబాబు, మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఏపీఎన్జీఓ ఉయ్యూరు నూతన కార్యవర్గం

విశాలాంధ్ర ,ఉయ్యూరు : ఏపీఎన్జిఓ ఉయ్యూరు తాలుకా యూనిట్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. స్థానిక ఎన్జీఓ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రక్రియలో బి. వెంక టేశ్వర రావు ప్యానల్ మాత్రమే నామినేషన్ వేయగా నిర్ణీత సమయంలోపు మరే నా మినేషన్ రాకపోవడంతో వెంకటేశ్వరరావు ప్యానల్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఎన్నికల అధికారి కె.పాపారావు, అసిస్టెంట్ ఎన్నికల అధికారి రాజేంద్ర ప్రకటించారు. అధ్యక్షుడుగా బి.వెంకటేశ్వరరావు, అసోసియేట్ అధ్యక్షుడుగా వై.శ్రీకృష్ణ, ఉపాధ్యక్షులుగా బివీవీఆర్ నాగేంద్రం, వి.రామానందు, కె.శ్రీనివాసరావు, సెక్రటరీగా ఎం.శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీలుగా సీహెచ్ శ్రీనివాసరావు, కె.బుజ్జిబాబు, కె.కృష్ణమోహనరావు, మహిళా జాయింట్ సెక్రటరీగా వీవీ హిమజ, ట్రెజరర్గా కేబీవీఎన్ మల్లేశ్వరస్వామి ఎన్నికయ్యారు. ఏపీ ఎన్జీఓ జిల్లా అధ్యక్షుడు ఏ.శ్రీనివాస్, కార్యదర్శి ఏ. వెంకటేశ్వరరావు, విజయవాడ సిటీ అధ్యక్షుడు సీవీఆర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే కాగిత పర్యటన

విశాలాంధ్ర-కృత్తివెన్ను : పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ నేడు మండలంలో పర్యటించనున్నట్లు టీడీపీ మండల అధ్యక్షులు నాగిడి చెన్నకేశవరావు, ప్రధాన కార్యదర్శి యాదిరెడ్డి కొండ బుధవారం తెలిపారు. ఈ పర్యటనలో కాగిత లక్ష్మీపురం ఉన్నత పాఠశాలలో నిర్మించిన అదనపు తరగతి గదులను ప్రారంభించనున్నారు. గ్రామంలో సిసి రోడ్లు, అంగన్వాడి భవనాలను ప్రారంభించినట్లు వారు తెలిపారు. అనంతరం చిన్న పాంద్రాక గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు. టీడీపీ కార్యకర్తలు, నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలిపునిచ్చారు.

15న సర్వసభ్య సమావేశం : ఎంపీడీఓ

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 15వ తేదీ మధ్యాహ్నం మండలంలోని ప్రజా ప్రతినిధులు హాజరవుతున్నందున మండల, గ్రామ స్థాయి అధికారులు పూర్తిస్థాయి సమాచారముతో హాజరవ్వాలని ఎంపీడీవో జె విమాదేవి ఒక ప్రకటనలో బుధవారం తెలిపారు.

17న పెన్షనర్ల దినోత్సవం

విశాలాంధ్ర-గన్నవరం : ఈనెల 17వ తేదీన పెన్షనర్ల దినోత్సవం బుద్ధవారం రోడ్డులోని రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో చేసేందుకు కార్యవర్గం నిర్ణయించిందని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు అవుటపల్లి మోహన్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర జేఏసీ అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు మరియు ఏపీ రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ నాయకులు బిలప్‌కుమార్ పాల్గొంటారని తెలిపారు. గన్నవరం పరిసర ప్రాంత రిటైర్డ్ ఉద్యోగులు ఉదయం 10:00 గంటలకు హాజరు కావాలని ఆయన తెలిపారు.

ప్లాస్టిక్ నిర్మూలనపై అవగాహన

విశాలాంధ్ర - ఘంటసాల : మండల కేంద్రమైన ఘంటసాల స్వఛేరాల్లో భాగంగా ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు గ్రామస్తులు కలిసి ప్లాస్టిక్ నిర్మూలన మొక్కలు నాటే కార్యక్రమం బుధవారం చేపట్టారు జాతీయ సేవా పథకంలో భాగంగా గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద యు వి ఆర్ గొర్రెపాటి స్కూల్ ,ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వద్ద , ఘంటసాల గ్రామపంచాయతీ వద్ద గ్రామస్తులు అధికారులు స్కూల్ విద్యార్థులు మొక్కలు నాటారు. ప్లాస్టిక్ నిర్మూలన మొక్కల పెంపకం పై అవగాహన ర్యాలీని నిర్వహిస్తూ గ్రామస్తులకు, స్కూల్ విద్యార్థులకు ఘంటసాల విద్యార్థులు చార్ట సహాయంతో అవగాహన కల్పించారు. జడ్పీ మాజీ ఉపాధ్యక్షులు గొర్రెపాటి వెంకట రామకృష? స్వఛోఘంటసాల సభ్యులు వి ప్రసాద్ రావు, జి సురేష్ పంచాయతీ సెక్రటేరియట్, టి. జయలక్ష్మి డాక్టర్ సి సంధ్యారాణి, డాక్టర్ ఎం ఉషారాణి, డాక్టర్ ఏ జె సువర?లతా పాల్గొన్నారు.

కలుపు మొక్కలపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర - ఘంటసాల : మండల కేంద్రమైన ఘంటసాల లో వయ్యారిభామ కలుపు మొక్కలపై రైతులకు ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం బాపట్ల విద్యార్థులు ఎన్ఎస్ఎస్లో అవగాహన కల్పించారు. ఘంటసాల లో వయ్యారిభామ కలుపు మొక్క యొక్క నివారణ చర్యలు గురించి రైతులకి వివరించి, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. వయ్యారిభామ వలన కలిగే నష్టాలు సమగ్ర యాజమాన్యం గురించి విద్యార్థులు వివరించారు. గ్రామస్తులు బాపట్ల ప్రొఫెసర్లు అయిన డాక్టర్ సి సంధ్యారాణి, డాక్టర్ ఎం ఉషారాణి, డాక్టర్ ఏజే స్వర?లత పాల్గొన్నారు

బాలికలకు సమగ్ర వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-గన్నవరం : మండలం దావజీగూడెంలోని ప్రభుత్వ ఎస్సీ, బీసీ సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో నిర్వహించిన తనిఖీలో భాగంగా, హాస్టళ్లలోని బాలికల ఆరోగ్య భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ప్రభుత్వ వైద్యశాల నుండి వైద్యులను పిలిపించి బాలికలకు వైద్య పరీక్షలు చేయించమని ఆదేశించారు. ఆదేశాల మేరకు బుధవారం మండలం ఎండిఓ స్వర్ణలత పర్యవేక్షణలో గన్నవరం ప్రభుత్వ వైద్యులు దావజీగూడెంలోని సంక్షేమ హాస్టళ్లలో బాలికలకు వైద్య పరీక్షలు చేశారు. ఈ పరీక్షల్లో బాలికల బరువు, రక్తహీనత, శారీరక ఎదుగుదల, కళ్ల చూపు, సాధారణ ఆరోగ్య సమస్యలు తదితర అంశాలను వైద్యులు పరిశీలించారు. వైద్య పరీక్షల అనంతరం అవసరమైన బాలికలకు మాత్రలు, టానిక్స్ పంపిణీ చేయడం, పోషకాహారం తీసుకోవాల్సిన అవసరం, వ్యక్తిగత పరిశుభ్రత, కాలానుగుణంగా వచ్చే వ్యాధులపై జాగ్రత్తలు తీసుకోవడం అంశాలపై వైద్యులు విలువైన ఆరోగ్య సూచనలందించారు. హాస్టళ్లలో బాలికలకు అందుతున్న ఆహారం, వసతి సౌకర్యాలు, పరిశుభ్రత అంశాలపై కూడా అధికారులు వివరాలు సేకరించి అవసరమైన సూచనలు చేశారు. బాలికల ఆరోగ్యం, భద్రత పరిరక్షణే ప్రభుత్వ లక్ష్యమని, సంక్షేమ హాస్టళ్లలో నివసించే విద్యార్థినిలకు అన్ని విధాలా మెరుగైన సదుపాయాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్టువిద్యార్థినిల ఆరోగ్య భద్రత పట్ల ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందనడానికి ఈ వైద్య పరీక్షల కార్యక్రమం మరో నిదర్శనంగా నిలిచింది అన్నారు.

విశాలాంధ్ర
ఎన్టీఆర్ జిల్లా

మధ్యాహ్నా భోజన పథకం తనిఖీ

విశాలాంధ్ర - జగ్గయ్యపేట : ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ప్రభుత్వ పాఠశాలలలో మధ్యాహ్నా భోజన పథకం అమలుపై మండల విద్యా శాఖాధికారి ఎల్. చిట్టిబాబు బుధవారం పలు పాఠశాలల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు మెనూ ప్రకారంగా విద్యార్థులకు భోజనాలు పెట్టవలెనని, కోడిగుడ్లు గాని చిక్కీలు గాని బెల్లం గాని డేట్ అయిపోయిన వాటిని తీసుకోకుండా ఉండవలెనని భోజన నిర్వాహకులకు సూచించారు.ఎటువంటి తేడాలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. 13వ వార్డు పాఠశాలను సందర్శించి మధ్యాహ్నా భోజనం మెనూ చూసి తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అప్పులు బాధతో ఆత్మహత్య

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): అప్పుల బాధ భరించలేక ప్రభుత్వ ఉద్యోగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన బుధవారం విజయవాడ పటమట పోలీస్‌స్టేషన్‌పరిధిలో చోటుచేసు కుంది. అయ్యప్పనగర్‌చౌదరిపేటకు చెందిన కే.లక్ష్మీ నరసింహాస్వామి((40) ఘంటశాలలో ఎంపీడీవో కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. రెండు సంవత్సరాలు అనారోగ్యంతో బాధ పడుతున్నారు. ఆయన భార్య భవానీపురంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో టీచర్‌గా పనిచేస్తున్నారు. అక్కడ పని చేసే కొంత మంది టీచర్ల వద్ద అప్పులు చేశారు. అనారోగ్యంతో అప్పులు కట్టలేకపోయారు. దీంతో మహిళా టీచర్లు లక్ష్మీ నరసింహాస్వామి ఇంటికి వెళ్లి తమ డబ్బులు తిరిగి ఇవ్వాలని గోడవకు దిగ్గారు. మనస్థాపానకి గురైన లక్ష్మీ నరసింహాస్వామి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలిం చారు. కేసు నమోదు చేసిన పటమట పోలీ సులు దర్యాప్తు చేపట్టారు.

CHANGE OF NAME

I **KHUSHBOO S TALATI** (Old Name) W/o Sanket Kumar D Talati, resident of D.No :40-17-181, Flat No:5, Siva Sai Sadan Apartment, Brundavan Colony, Vijayawada-520010, NTR District, Andhra Pradesh. I have changed my name as **KHUSHBOO SANKET KUMAR TALATI (New Name)** W/o Sanket Kumar D Talati. Here after my name is known as **KHUSHBOO SANKET KUMAR TALATI (New Name)** W/o Sanket Kumar D Talati. for all future purposes .

CHANGE OF NAME

I **DHRUTI R TALATI** (Old Name) D/o Ronak Kumar D Talati, resident of D.No :40-17-181, Flat No:5, Siva Sai Sadan Apartment, Brundavan Colony, Vijayawada-520010, NTR District, Andhra Pradesh. I have changed my name as **DHRUTI RONAK KUMAR TALATI (New Name)** D/o **RONAK KUMAR DINESH KUMAR TALATI**. Here after my name is known as **DHRUTI RONAK KUMAR TALATI (New Name)** D/o **RONAK KUMAR DINESH KUMAR TALATI**. for all future purposes .

దస్తావేజులు పోయినవి

నా క్లయింటు కృష్ణాజిల్లా, పెనమలూరు మండలం, కానూరు గ్రామ కాపురస్తురాలైన **కొత్త ఈశ్వర ప్రసాద్ గారి భార్య గారైన కొత్త పంకజా** దేవి గారి సంజాయిషీ పొంది తెలియజేయునది ఏమనగా. నా క్లయింటు తన మరియు తన సోదరిగారైన **యనమంద్ర దుర్గాదేవి గారి** పేరున గల విజయవాడ ఎస్ఆర్ఓ. నందు రిజిష్టరు కాబడిన విక్రయ **దస్తావేజు నెం.2584/1982ను** నా క్లయింటు తన గృహము నుండి కానూరు సెంటరుకు వెళ్ళి జిరాక్సు తీయించుకుని తిరిగి ఇంటికి వచ్చుచుండగా మార్గమధ్యమున ఎక్కడో పడిపోయినది. ఎవరికైనా దొరికినయెడల నా క్రింది చిరునామాలో తెలియజేయగలరు.

వై.వి.రామకృష్ణ, అడ్వకేట్,
జి.యఫ్.5, అనుపమ అపార్టుమెంటు,
కాట్రగడ్డ పిచ్చయ్య వీధి, లబ్బీపేట,
విజయవాడ-10, సెల్ నెం.7799165999
విజయవాడ, తేదీ: 09-12.2025

మహారాజశ్రీ VIIవ అదనపు సీనియర్ సివిల్ జడ్జి విజయవాడ కోర్టులో

F.D.P.No.6/2025 in O.S.No. 281/2021

పెదర్ల విజయ లక్ష్మి మరియు ఇతరులు
- పిటిషనర్స్/ప్లెయింటిఫ్స్
మరియు
రాపర్ల వెంకటేశ్వర రావు (died)
మరియు ఇతరులు - రెస్పాండెంట్స్/డిఫెండెంట్స్

R-2: రాపర్ల సత్యనారాయణ, S/o. లేటు వెంకట సుబ్బయ్య, R /o. గంగానమ్మ గుడి దగ్గర, పాత కవులూరు, జి. కొండూరు మండలం, కృష్ణాజిల్లా.
R-3: శ్రీమతి కొడాలి శేషారత్నం, W/o. లేటు దశరధ రామయ్య, R /o. గంగానమ్మ గుడి దగ్గర, పాత కవులూరు, జి. కొండూరు మండలం, కృష్ణాజిల్లా,
R-4: రాపర్ల తిరుపతమ్మ, S/o. లేటు వెంకటేశ్వర రావు, R/o. గంగానమ్మ గుడి దగ్గర, పాత కవులూరు, జి. కొండూరు మండలం, కృష్ణా జిల్లా.
R-5: శ్రీమతి రాపర్ల అన్నపూర్ణమ్మ, W/o. లేటు రాపర్ల పాపారావు, R/o. గంగానమ్మ గుడి దగ్గర, పాత కవులూరు, జి. కొండూరు మండలం, కృష్ణా జిల్లా.
R-6: రాపర్ల ధనసు, D /o. లేటు రాపర్ల పాపారావు, R /o. గంగానమ్మ గుడి దగ్గర, పాత కవులూరు, జి. కొండూరు మండలం, కృష్ణా జిల్లా. (మైనర్, రాపర్ల అన్నపూర్ణమ్మ గారి సంరక్షణలో, రెస్పాండెంట్-4)
R-7 : రాపర్ల యోగేష్, S/o. లేటు రాపర్ల పాపారావు, R/o. గంగానమ్మ గుడి దగ్గర, పాత కవులూరు, జి. కొండూరు మండలం, కృష్ణాజిల్లా. (మైనర్, రాపర్ల అన్నపూర్ణమ్మ గారి సంరక్షణలో, రెస్పాండెంట్-4)
R-8 : కోగంటి అపర్ణ, W/o. కోగంటి శేష, R /o. గంగానమ్మ గుడి దగ్గర, పాత కవులూరు, జి. కొండూరు మండలం, కృష్ణాజిల్లా.

యీ నెంబరు పిటిషన్ ఫైనల్ డిక్రీ అమలు నిమిత్తము దాఖలు చేసియున్నారు. సదరు ఫైనల్ డిక్రీ పిటిషన్ లో రెస్పాండెంట్స్ నోటీస్ నిమిత్తము **తేదీ: 17-12-2025న** వాయిదా వేసియున్నారు. సదరు వాయిదాకు పై కోర్టు వారి ఎదుట ఉదయం **గం.10:30ని.లకు** హాజరై ఆక్షేపణలు తెలియజేసుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

వాయిదా తేదీ: 17.12.2025
(శ్రీ కోర్టు వారు ఉత్తర్వుల ప్రకారము)

నూతక్కి ఉదయ్ కుమార్,
అడ్వకేట్ ఫర్ పిటిషనర్స్, విజయవాడ

వాడీ వేడిగా వీఎంసీ కౌన్సిల్

- మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై కౌన్సిల్‌లో రభస
- జోజినగర్ 42 ప్లాట్లు కూల్చివేతపై సుదీర్ఘ చర్చ
- ఐలమ్మ పేరు బోర్డు తొలిగింపుపై తీవ్ర నిరసన
- జగనన్న ప్లాట్లు, టిడ్కో ఇళ్లపై వాదోపవాదనలు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వసభ్య సమావేశం వాడీవేడిగా జరిగింది. నగరపాలక సంస్థ కార్యాలయంలోని కౌన్సిల్‌హాల్‌లో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మీ అధ్యక్షతన బుధవారం కౌన్సిల్ సమావేశం జరిగింది. కౌన్సిల్ ఆమోదం కోసం 177 భారీ ఏజెండాను కౌన్సిల్ ముందుంచగా పలు అంశాలపై అధికార, విపక్ష సభ్యుల మధ్య వాడీవేడీగా చర్చ జరిగింది. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను అధికార పక్షం తప్పుపట్టటంతో కౌన్సిల్‌లో పెద్దఎత్తున అధికార, విపక్ష సభ్యుల మధ్య వాదోపవాదనలు చోటు చేసుకున్నాయి. భవానీపురం జోజినగర్‌లో ఇటీవల కూల్చివేసిన 42 నివాస గృహాల అంశంపై కూడా తీవ్ర స్థాయిలో చర్చ నడిచింది. నగరపాలక సంస్థకు చెందిన కళ్యాణ మండపానికి ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు ఐలమ్మపేరు పెట్టిన బోర్డును తొలిగించటంపై పలువురు సభ్యులు తీవ్ర నిరసన తెలిపారు. పేదల గూడుకోసం గత ప్రభుత్వం ఇచ్చిన జగనన్న ప్లాట్లు, టిడ్కో గృహాల కేటాయింపుపై సభ్యులు అధికారులను నిలదీశారు. తొలుత ప్రశ్నోత్తరాల అవర్‌లోని అంశాలపై చర్చ జరిగింది. మొత్తం 11 అంశాలపై సభ్యులు అడిగిన ప్రశ్నలను చర్చించాల్సి ఉండగా కేవలం జగనన్న లేఅవుట్లు ప్లాట్లు కేటాయింపు, నిర్మాణం, ఇంకా జరగాల్సిన పనులు, నగరపాలక సంస్థకు చెందిన వెహికల్ డిపోలోని వాహనాల స్థితిగతులు, ఉద్యోగుల పనితీరు రెండు అంశాలపైనే సుధీర్ఘ చర్చ జరిగింది. జగనన్న ప్లాట్లపై సభ్యులు అడిగిన ప్రశ్నకు సంబందిత అధికారులు పొంతనలేని సమాదానాలు చెప్పటంతో అధికారులు, సభ్యుల మధ్య తీవ్ర వాదోపవాదనలు జరిగాయి. దీంతో మేయర్ కలుగజేసుకుని నిర్దిష్టమైన సమాదానం చెప్పాలని అధికారులను ఆదేశించటంతో కమిషనర్ ధ్యానచంద్ర కలుగజేసుకుని జగనన్న ప్లాట్లు, ఇళ్ల నిర్మాణం, ఇతర పనులు సీఆర్‌డీఏ పరిధిలో ఉండటంతో వాటికి సంబంధించిన పనులన్నీ సీఆర్‌డీఏనే చూస్తున్నారని వివరణ ఇవ్వటంతో సద్దుమణిగింది. దీంతో ప్రశ్నోత్తరాల అవర్ ముగియటంతో అనంతరం మేయర్ ఏజెండాలోని అంశాలను సభ ముందుంచారు. పలు అంశాలపై సుదీర్ఘ చర్చ జరగ్గా, కొన్ని అంశాలపై అధికార విపక్ష సభ్యుల మధ్య తీవ్రస్థాయిలో వాదోపవాదనలు చోటు చేసుకున్నాయి.

ఏజెండాలోని 28వ అంశమైన 27వ డివిజన్‌లో నిర్మించిన కళ్యాణ మండపానికి ప్రముఖ స్వాతంత్ర్య సమరయోదురాలు చిట్యాల ఐలమ్మ పేరును కౌన్సిల్ తీర్మానం ఆమోదంతో నామకరణం చేయగా, ఆపేరున్న బోర్డును ఇటీవల తొలిగించటంపై పలువురు సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనిపై అధికారులు, కమిషన్ ఇచ్చిన సమాదానంపై సభ్యులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేయటంతో మేయర్ కాలుగజేసుకుని స్పష్టమైన సమాదానం చెప్పాలని ఆదేశించారు. దీంతో తొలిగించిన బోర్డును ఏర్పాటు చేస్తామని కమిషనర్ హామీ ఇవ్వటంతో సమస్య సర్దుమణింది.

జోజినగర్‌లో ఇళ్ల కూల్చివేతపై ఆగ్రహం

46వ డివిజన్ భవానీపురంలోని జోజినగర్‌లో కూల్చివేసిన 42 నివాస గృహాలపై వాడీవేడిగా చర్చ జరిగింది. దీనిపై కౌన్సిల్‌లో పలువురు సభ్యులు అధికారులను నిలదీశారు. దీంతో మేయర్ కలుగజేసుకుని కోర్టు ఆదేశాలను పరిగణలోకి తీసుకుని నిర్వాసితులైన బాధితులకు న్యాయం చేసేందుకు తీర్మానాన్ని ప్రవేశపెట్టి ఆమోదించారు. దీంతో వివాదం సద్దుమణింది. అనంతరం మెడికల్ కళాశాల ప్రైవేటకరణ అంశం తెరమీదరకు రావటంతో సభలో ఒక్కసారిగా గందరగోళం నెలకొంది. అధికార, విపక్ష సభ్యుల మధ్య మాటల యుద్ధం చోటు చేసుకొని సభ అరుపులు కేకలతో మార్మోగింది. సభలో ఎవరేమీ మాట్లాడుతున్నారో కూడా అర్థం కాని రీతిలో వదోపవాదనలు చోటు చేసుకున్నాయి. చివరకు ఈ అంశాన్ని ఏజెండాలో చేర్చి మెడికల్ కాలేజీలను ప్రభుత్వమే నిర్వహించాలని తీర్మానం చేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్లు బెల్లందుర్గ, అవుతు శైలజారెడ్డి, ఫ్లోర్ లీడర్లు వెంకట సత్యనారాయణ, నెలబండ్ల బాలస్వామి, బోయి సత్యబాబు, వివిద శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

రైతాంగాన్ని నిర్లక్ష్యం చేయడం తగదు

-పంటలను తక్షణమే కొనుగోలు చేయాలి
-దోనేపూడి శంకర్ డిమాండ్

విశాలాంధ్ర-తిరువూరు: దేశానికి అన్నం పెట్టే అన్నదాతను నిర్లక్ష్యం చేయడం ప్రభుత్వానికి తగదని నిబంధనలు సడలించి పత్తి, ధాన్యం, మొక్కజొన్న పంటలను తక్షణమే కొనుగోలు చేయాలి సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ డిమాండ్ చేశారు. బుధవారం పార్టీ ఎన్టీఆర్ జిల్లా సమితి, రైతు సంఘాల ఆధ్వర్యంలో తిరువూరు మార్కెట్ యార్డ్ ఎదుట రైతులు బైఠాయించి ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దోనేపూడి శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ముంథా తుఫాన్ ప్రభావంతో రైతులకు రూ.5,690 కోట్లు నష్టం జరిగిందని స్వయంగా సీఎం చంద్రబాబునాయుడు ప్రకటించినప్పటికీ కేంద్ర నుంచి నామమాత్ర సహాయం మాత్రమే అందిందని విమర్శించారు. ఇప్పటి వరకు రైతుకు ఒక్క రూపాయి కూడా అందలేదని తెలిపారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు సంఘం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మల్నిడి యల్లమందారావు, చుండూరు సుబ్బారావు, కౌలు రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బుడ్డి రమేష్, మేకల డేవిడ్, రైతు సంఘం గౌరవ అధ్యక్షుడు తూము కృష్ణయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరు వెంకటేశ్వరరావు ప్రసంగించారు. ఈ నిరసనలో తిరువూరు రూరల్ , విసన్నపేట, ఏ కొండూరు మండలాల కార్యదర్శులు సింహాద్రి వనమాలి, ముచ్చింతల వెంకటేశ్వరరావు, మరసకట్ల త్యాగరాజ, పత్తి రైతు సంఘం నాయకులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సంక్షోభంలో రైతన్న

పట్టించుకోని కూటమి ప్రభుత్వం... నిరసనలో జి.కోటేశ్వరరావు

విశాలాంధ్ర -విజయవాడ: రైతుల సమస్యలు కూటమి ప్రభుత్వం గాలికి వదిలేసిందని సీపీఐ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు ఆరోపించారు. రైతులు పండించిన పంటకు కేంద్రం ప్రకటించిన మద్దతు ధరలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ప్రకటించి పండించిన పంటలను వెంటనే కొనుగోలు చేయాలని, కౌలురైతులకు అన్నదాత సుఖీభవ వర్తింపచేసి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ , రైతు సంఘం రాష్ట్ర సమితుల పిలుపు మేరకు బుధవారం నగరంలోని ధర్నా చౌక్ లో నగర సమితి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన ధర్నా చేపట్టారు. జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఖరీఫ్‌లో 50 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేస్తామని, కనీసం పండించిన పంటను నిల్వ చేసు కొనేందుకు గోనె సంచులను కూడా రైతాంగానికి అందించడంలో విఫలమవుతుందని విమర్శించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించ డంతో పాటు రైతాంగ సమస్యల పరిష్కారానికి స్పష్టమైన కార్యచరణ ప్రకటించాలి. పంట నష్టపోయిన రైతులకీ నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో నగర సహాయ కార్యదర్శులు లంక దుర్గారావు,నక్క వీరభద్రరావు నగర కార్యదర్శివర్గ సభ్యులు కె.వి.భాస్కరరావు, మూలి సాంబశివరావు, తాడి పైడయ్య, కొట్టు రమణారావు, సంగుల పేరయ్య, నగర కార్యవర్గ సభ్యులు డి.వి.రమణ బాబు, తూనం వీరయ్య, సింగరాజు సాంబశివరావు, మహిళా సమాఖ్య నాయకులు తమ్మిన దుర్గ, దుర్గాసి రావణమ్మ, ప్రజాసంఘాల నాయకులు, డివిజన్ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ జోసెఫ్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఇటీవల ఉత్తప్రదేశ్ లో జరిగిన జాతీయ స్థాయి తైక్వాండో పోటీలలో గుణదల లోని సెయింట్ జోసెఫ్ స్కూల్ విద్యార్థులు ఆర్.అఖిలేష్, యూ. గణేష్ కుమార్, జే.మోహన శివనాగ సాయి, జీ.జోషిత అండర్-14 పూమేసే వివిధ విభాగాల్లో పాల్గొని 16 బంగారు పతకాలు, 5 వెండీ పతకాలు, 4 బ్రాంజ్ పతకాలు సాధించారని ఉమ్మడి కృష్ణాజిల్లా తైక్వాండో అసోసియేషన్ సెక్రటరీ మలిశెట్టి అంకమ్మరావు, తెలిపారు. . పతకాలు సాధించిన క్రీడాకారులకు కోచ్ ఎం.అంకమ్మరావు, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు సిస్టర్ ఫైనీటోమ్స్, స్కూల్ కరస్పాండెంట్ ఫాదర్ యం.వరప్రసాద్ అభినందించారు. ఆర్. అఖిలేష్ : 7 బంగారు పతకాలు, 2 వెండీ పతకాలు, 1 కాంస్య పతకం, యూ.గణేష్ కుమార్: 4 బంగారు, 1వెండీ, 1 కాంస్య పతకం , జే. మోహన్ శివ నాగ సాయి : 3 బంగారు, 1 వెండీ, 1 కాంస్య పతకం, జీ. జోషిత : 2 బంగారు, 1 వెండీ, 1 కాంస్య పతకాలు సాధించారు.

మానవ హక్కులపై అవగాహన

విశాలాంధ్ర-గంపలగూడెం : తోట మూల లోని విశిష్ట జూనియర్ & డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన మానవ హక్కులఅవగాహనసదస్సు బుధవారం నిర్వహించారు. ఈ సదస్సులో తిరువూరు జూనియర్ ఆడిడిషనల్ సివిల్ జడ్జ్ కె. సూర్యతేజ మాట్లాడుతూ. ప్రతి ఒక్కరూ మానవహక్కులను గౌరవించాలని లింగం, మతం, జాతియత వంటి విభేదాలు లేకుండా ప్రతి ఒక్కరు నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీపీ బదేమియా, బార్ కౌన్సిల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వెంకటరెడ్డి, పలువురు సీనియర్ న్యాయ వాదులు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి భవానీ దీక్షల విరమణ

-భక్తుల భద్రత, వసతులపై ప్రత్యేక దృష్టి
-ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు
- ఏర్పాట్లను పరిశీలించిన ఇన్‌ఛార్జ్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ

విశాలాంధ్ర-విజయవాడ: ఈ నెల 11వ తేదీ గురువారం నుంచి 15వ తేదీ వరకు జరగనున్న భవానీ దీక్షల విరమణ కార్యక్రమానికి అధికారులు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. భవానీలకు ఏ విధమైన అసౌకర్యం తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. ఎటువంటి అవాంఛనీయమైన సంఘటనలు చోటుచేసుకుండా భారీ పోలీస్ బందోబస్తుతో పాటు పటిష్టమైన భద్రత, నిరంతరం సీసీ కెమెరాల పర్యవేక్షణకు చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం ఇన్‌చార్జి కలెక్టర్ ఎస్ ఇలక్కియ, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఈవో వీకే శీనా నాయక్, పోలీస్, వీఎంసీ తదితర శాఖల అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి ఏర్పాట్లను పరిశీలించారు. సమన్వయంతో పనిచేసి భవానీ దీక్షల విరమణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఇన్‌ఛార్జ్ కలెక్టర్ కోరారు.

4,129 మందితో పటిష్టమైన బందోబస్తు : సీపీ

భవానీ భక్తులకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా 12 కాంపోనెంట్లలో మొత్తం 71 సెక్టార్లుగా విభజించి వివిధ జిల్లాలు, పోలీస్ కమీషనరేట్ పరిధిలో మొత్తం 4129 మంది పోలీస్ అధికారులు, సిబ్బందిని వినియోగించి పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు నగర పోలీస్ కమీషనర్ ఎస్వి రాజశేఖరబాబు తెలిపారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి బందోబస్తు విధులు నిర్వహించేందుకు వచ్చిన పోలీస్ అధికారులకు తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో భవానీ భక్తుల భద్రతకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు శాఖాపరంగా పాటించాల్సిన నిబంధనలకు ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎస్వి రాజశేఖరబాబు మాట్లాడుతూ వివిధ ప్రాంతాల్లో రద్దీని ఎప్పటికప్పుడు గమనిస్తూ సిబ్బందిని అప్రమత్తం చేస్తూ అధికారులకు సమాచారం అందించాలని తెలియజేసారు. భవానీలకు ఎటువంటి ట్రాఫిక్ అవాంతరాలు కలుగకుండా, ఇబ్బందులు లేకుండా అప్రమత్తంగా, సమర్ధవంతంగా పోలీస్ అధికారులు, సిబ్బంది విధులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీపీలు కృష్ణ కాంత్ పటేల్ , బి లక్ష్మీనారాయణ, షిరీన్ బేగం, ఎస్‌విడిప్రసాద్ , జి.ఆనంద్ బాబు, ఏడీసీపీ గుణ్ణం రామ కృష్ణ , ఇతర ఏడీసీపీలు, ఏసీసీలు,, ఇన్‌స్పెక్టర్లు, ఎస్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

భవానీ దీక్ష విరమణకు సర్వం సిద్ధం

నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరంలో భవానీ దీక్షల విమరణకు అవసరమై అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర తెలిపారు. నగర పర్యటనలో భాగంగా కమిషనర్ బుధవారం స్థానిక కృష్ణవేణి ఘాట్, భవానీ ఘాట్, పున్నమి ఘాట్, కెనాల్ రోడ్‌లోని వినాయకుని గుడి, గిరిప్రదక్షణ ప్రాంతాల్లో పర్యటించి ఏర్పాట్లును పరిశీలించారు. డిసెంబర్ 11 నుంచి 15వ తేదీ వరకు జరిగే భవానీ దీక్ష విమరమణలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. 83 ప్రదేశాల్లో వాటర్ పాయింట్లు, 485 మరుగుదొడ్లు, 8 ప్రదేశాల్లో చెప్పుల స్టాండ్, సామాన్లు భద్రపర్చుకునే ప్రదేశం, పారిశుధ్య నిర్వాహణకు 1680 మంది కార్మికులు, భవానీ దుస్తులు తొలిగించేందుకు కన్వెయర్ బెల్టు, వాహనాలు, నిరంతరం పర్యవేక్షణకు 24గంటలు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ డా.చంద్రశేఖర్, ఈఈ శ్రీనివాస్, ఏఎంవోహెచ్ డా.అన్నపూర్ణ సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛ్ భారత్-ప్లాస్టిక్ రహిత నగరంపై వార్డు సెక్రటరీలకు శిక్షణ

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : స్వచ్ఛ్ అంధ్ర కార్పొరేషన్, ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ లోకల్ గవర్నమెంట్ సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిదిలోని వార్డు సెక్రటరీలకు ఘన, వ్యర్థాల నిర్వాహణ, ప్లాస్టిక్ నిర్మూలనపై శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ శిక్షణలో రిసోర్సు పర్సన్స్ హరీష్, శ్రీనివాస్‌లు నగర స్థాయి శానిటేషన్ విదానాలు, తడి పొడి చెత్త వర్గీకరణ, ప్లాస్టిక్ తగ్గింపు చర్యలు, వార్డు స్థాయిలో సేవల మెరుగుదలపై సమగ్ర మార్గదర్శకాలు వివరించారు. భవిష్యత్తులో ఈ శిక్షణ కార్యక్రమాలను నగరంలోని ఇంటింటికి అందిచనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, వార్డు సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న నిర్మాణ కార్మికుల సంతకాల సేకరణ

విశాలాంధ్ర-విజయవాడ: భవన నిర్మాణ కార్మికుల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ విజయవాడ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గత కొన్ని రోజులుగా చేపట్టిన సంతకాల సేకరణ కొనసాగుతోంది. యూనియన్ నగర అధ్యక్షుడు బెవర శ్రీనివాసరావు అధ్యక్షతన కృష్ణలంక ఎం హెూటల్ సెంటర్ నందు బుధవారం సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నగర కార్యదర్శి మూలి సాంబశివరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం సంక్షేమ బోర్డు నిర్వీయం చేస్తే ఎన్నికల ముందు సంక్షేమ బోర్డు పునరుద్ధరిస్తామని కూటమి నేతలు కార్మికులకు హామీ ఇచ్చారు తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చి 20 నెలలు గడిచిన బవన నిర్మాణ కార్మికుల సమస్యలు పట్టించుకోకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు . ఎన్టీఆర్ జిల్లా యూనియన్ కార్యదర్శి సోనా రాజు ఈ ప్రభుత్వం మాటలకే పరిమితం తప్ప ఎక్కడ భవన నిర్మాణ కార్మికులకు ఇచ్చిన హామీలను కొనసాగించకపోగా అణువణువునా భవన నిర్మాణ కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తోందని, విజయవాడలో ఉన్న భవన నిర్మాణ కార్మికులు పనులు లేక అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యూనియన్ నగర కార్యదర్శి చీర్ల రామస్వామి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం ఎందుకు...? గెలిచిన తరువాత భవనిర్మాణ కార్మికులను ఇబ్బంది పెట్టడం ఎందకని ప్రశ్నించారు. సంక్షేమ బోర్డులో డబ్బులు అన్ని చంద్రన్న బీమా వివిధ పథకాలకు వినియోగించడం దారుణమన్నారు . ఇలాగే కొనసాగితే ధర్నా చౌక్ లో భవన నిర్మాణ కార్మికులతో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ డిప్యూటీ కార్యదర్శి చల్లా వెంకటరమణ , సహాయ కార్యదర్శి రెడపంగు ప్రభుదాస్, మస్తాన్, చిన్న భాష, పెద్ద భాష కార్మికులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణపై అధికారుల కసరత్తు

విశాలాంధ్ర, విస్సన్నపేట : విస్సన్నపేటలో గురువారం జరుగనున్న మండలపరిషత్తు అధ్యక్ష ఎన్నికపై ఎంపీడీవో సిహెచ్.చిన్నరాట్నాలు, తహశీల్దారు కె.లక్ష్మీకల్యాణి, ఎస్ఐ జి.రామకృష్ణ ముమ్మరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. విస్సన్నపేట గ్రామంలో ఎన్నికల సందర్భంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు 144 సెక్షన్ నిషేదాజ్ఞలు విధించినట్లు తెలిపారు. ఉదయం 11గంటలకు ఎన్నికల ప్రక్రియ జరుగుతుందని, మండలపరిషత్తు ప్రాంగణంలోకి అనుమతి లేకుండా ఎవరికీ ప్రవేశం ఉండదని పేర్కొన్నారు. కార్యాలయం వద్ద బ్యారికేడ్లు, మైక్‌లు ఏర్పాటు చేశారు. ఇక్కడ జరుగుతున్న ఏర్పాట్లను బుధవారం సాయంత్రం తిరువూరు ఆర్డీవో డా.కె.మాధురి పరిశీలించారు.

విశాలాంధ్ర
గుంటూరు జిల్లా

ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరిలో ఈనెల 16 న సీఎం చంద్రబాబు నాయుడు, పోలీస్ ఉద్యోగాలకు ఎంపికైన వారికి నియామక పత్రాలను అందించే కార్యక్రమంలో పాల్గొననున్నందున అక్కడి ఏర్పాట్లను బుధవారం జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, ఎస్పీ వకూల్ జిందాల్, డీఐజీ సత్యేష్ బాబు తదితర అధికారులు పరిశీలించి అవసరమైన సూచనలు జారీ చేశారు.

ఎస్టీయూ నాయకులకు ఘన సన్మానం

విశాలాంధ్ర-ఫిరంగిపురం : మండలంలో ఎస్టీయూ నూతన నాయకులకు మండల విద్యాశాఖ కార్యాలయంలో మండల విద్యాశాఖ అధికారి చేతుల మీదుగా బుధవారం ఘన సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ నెల 7వ తేదీన గుంటూరులో జరిగిన జిల్లా ఎస్టీయూ ఏపీ 79వ కౌన్సిల్ సమావేశంలో ఫిరంగిపురం మండలం నుంచి ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్‌గా పుల్లా త్యాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులుగా పీఎస్ హెచ్ఎం వి.శౌరి, జిల్లా కార్యదర్శిగా ఏవీరాజు ఎన్నికైన సందర్భంగా ఎంఈఓ షేక్ సుభాని చేతుల మీదుగా శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. నూతనంగా ఎన్నికైన నాయకులను సన్మానించిన వారిలో ఎంఈఓతో పాటు మండల ఎస్టీయూ నాయకులు పాలడుగు ప్రసాద్, కార్యదర్శి సుందర రావు, ఆర్థిక కార్యదర్శి మేడ శ్రీను, అనిల్, సాంబశివరావు, బాలు, అంకమ్మరావు, రామ్ కుమార్, యూటీఎఫ్ నాయకులు శ్రీనివాస్ కార్తీక్, శ్రీనివాస్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మంత్రి అచ్చెన్నాయుడును కలిసిన డీసీఎంఎస్ చైర్మన్ వడ్రాణం హరిబాబు

విశాలాంధ్ర - గుంటూరు వైద్యం : రాష్ట్ర డీసీఎంఎస్ చైర్మన్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడును బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు డీసీఎంఎస్ చైర్మన్ వడ్రాణం హరిబాబు, ఇతర చైర్మన్లు పలు వ్యవసాయ సంబంధ సమస్యలపై చర్చించారు. అలాగే రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న పలు సంస్కరణలు రైతులకు ఎరువులు ఎమ్మార్పీ ధరలకు అందుబాటులో ఉంచడం.. పండించిన పంటను సమయానికి కొనుగోలు చేయడం వంటి నిర్ణయాలను వారు మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. అనంతరం డీసీ ఎంఎస్ చైర్మన్ వడ్రాణం హరిబాబు మాట్లాడుతూ ఉమ్మడి గుం టూరు జిల్లాల వ్యాప్తంగా డీసీఎంఎస్‌లు రైతుల సేవలో నిరంతరం ముందంజలో ఉన్నట్లు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో రాష్ట్ర డీసీఎంఎస్ ఉపాధ్యక్షులు వెస్ట్ గోదావరి చైర్మన్ చాగంటి మురళీకృష్ణ, ప్రకాశం జిల్లా చైర్మన్ కాశీరెడ్డి, కృష్ణాల్లా చైర్మన్ బండి శివరామకృష్ణ తదితర చైర్మన్లు ఉన్నారు.

జాతీయ సదస్సులో నిర్మల ఫార్మసీ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-మంగళగిరి:విజయవాడలోని కేవీ ఎస్ఆర్ సిద్ధార్థ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ఆధ్వర్యంలో డిసెంబర్ 3,4 తేదీలలో బయోటెక్నాలజీ విభాగం స్పాన్సర్ చేసిన 'బయో ఫార్మాస్యూటికల్ ప్రొడక్ట్ డెవలప్‌మెంట్ అండ్ నానో క్యారియర్ డిజైన్ ఫర్ ఎంజైమ్ బేస్డ్ సైటోటాక్సిక్ థెరా ప్యూటిక్స్ ఇన్ కాన్సర్ ట్రీట్మెంట్' అంశంపై జాతీయ సదస్సు ఘనంగా జరిగింది. ఈ రెండు రోజుల సదస్సులో దేశవ్యాప్తంగా అనేక కళాశాలల విద్యార్థులు పాల్గొని తమ పరిశోధనా ప్రతిభను ప్రదర్శించారు. బీఫార్మసీ తృతీయ సంవత్సరం విద్యార్థిని అక్ష సాత్విక డాక్టర్ కె.సౌజన్య మార్గదర్శకత్వంలో 'డాకింగ్ అధ్య యనాలు' అంశంపై చేసిన ప్రెజెంటేషన్‌కు ప్రథమ బహుమతి దక్కింది. అలాగే ఫార్మా-డి తృతీయ సంవత్సరానికి చెందిన హర్షిత, అక్షితలు వి.పద్మజ సూచనలో 'టీకా కోసం మైక్రోబైమ్ థెరపీ' అంశంపై చేసిన ప్రదర్శనకు తృతీయ బహుమతి అందుకున్నారు. విద్యార్థులు సాధించిన ఈ విజయాలపై నిర్మల కాలేజ్ ఆఫ్ ఫార్మసీ కరస్పాండెంట్ రేవ్. సిస్టర్ జి.నిర్మల జ్యోతి, ప్రిన్సిపాల్ డాక్టర్ బి.పాముల రెడ్డి, అధ్యాపక వర్గం అభినందనలు తెలిపారు. విద్యార్థుల సామర్థ్యాన్ని వెలికితీసేందుకు కళాశాల అందిస్తున్న ప్రోత్సాహం, ఉపాధ్యాయుల నిబద్ధతే ఈ విజయాలకు దారితీసిందని వారు పేర్కొన్నారు.

మహిళలపై డిజిటల్ హింసను వ్యతిరేకించాలి

విశాలాంధ్ర- గుంటూరు వైద్యం : దేశంలో మహిళలపై పెరిగిపోతున్న డిజిటల్ హిం సను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని హోప్ విన్ హాస్పిటల్ వ్యవస్థాపకులు, డిజిటల్ హింస వ్యతిరేక ర్యాలీ కార్యక్రమ సమన్వ యకర్త డాక్టర్ షమ సుల్తానా అన్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ గుం టూరు శాఖ, ప్రసూతి, గైనకాలజికల్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం ఉదయం స్థానిక నాజ్ సెంటర్ నుండి హిందూ కళాశాల కూడలి వరకు 'మహిళలపై డిజిటల్ హింసకు వ్యతిరేకంగా ర్యాలీ' నిర్వహించారు. అనంతరం డాక్టర్ షమ సుల్తానా మాట్లాడుతూ మహిళలను గౌరవించే దేశం భారతదేశమని ప్రపంచ దేశాలలో ఎంతో పేరు ఉందని, అయితే నేడు డిజిటల్ మీడియాలో మహిళలపై వస్తున్న ట్రోలింగ్స్, పోస్టింగ్స్ మహిళలను కించ పరిచేవిగా ఉంటున్నాయని ఆమె ఆవేదన వ్యక్తంచేశారు. ఇండియన్ మెడికల్ అసోసి యేషన్ గుంటూరు శాఖ అధ్యక్షులు డాక్టర్ టి.సేవకుమార్ మాట్లాడుతూ మనదేశంలో డిజిటల్ హింస బాగా పెరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రసూతి మరియు గైనకాల జికల్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ శనక్కాయల ఉమా శంకర్ మాట్లాడుతూ దేశంలో మహి ళలపై జరుగుతున్న వివిధ రకాల హింసల నియంత్రణ.. నిరోధాలకు పాలకులు దృష్టి సారించాలన్నారు. డిజిటల్ హింసకు వ్యతిరేకంగా ఐఎంఏ, ప్రసూతి మరియు గైనకాల జికల్ సొసైటీ సంయుక్తంగా పోస్టర్, వ్యాస రచన వంటి వివిధ పోటీలను నవంబర్ 25వ తేదీ నుండి డిసెంబర్ 10వ తేదీ వరకు నిర్వహించామన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు ఈ నెల 13వ తేదీన గుంటూరులోని జీఎంఏ హాలులో ప్రముఖుల చేతుల మీదుగా బహుమతులు అంద అందజేస్తామని తెలిపారు. ఈ ర్యాలీలో ఐఎంఏ గుంటూరు శాఖ కార్యదర్శి డాక్టర్ బి.సాయికృష్ణ, డాక్టర్ బి.బి అప్పారావు, గైనకాలజిస్టులు డాక్టర్ ఎస్.రాజకుమారి, డాక్టర్ అనిత, ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ పిఎస్ఎస్ హరిత, మలినేని ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినీలు, హోప్ విన్ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దస్తావేజు పోయినది

గుంటూరు జిల్లా, ఫిరంగిపురం మండలం మరియు గ్రామం, కొత్తపేట, డోరు నెం.14-258రు కాపురస్తులు లేటు బద్దూరి సుబ్బారెడ్డి గారి కుమారుడు **బద్దూరి చంద్రారెడ్డి** (సెల్: **90591 11233**) అను నేను తెలియజేయునది ఏమనగా- నా పేరిటకు ఫిరంగిపురం సబ్ రిజిస్ట్రారు వారి కార్యాలయంలో రిజిష్టరు కాబడిన దఖలు దస్తావేజు నెం.**3/1997** ఒరిజినల్‌ను ది.**18-11-2025**న ఫిరంగిపురం సెంటర్‌కు జిరాక్సు నిమిత్తం వెళ్లు చుండగా పోగొట్టుకున్నాను. ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

పోయినవి

గుంటూరు జిల్లా, తుళ్ళూరు మండలం మరియు గ్రామం, హరిజన కాలనీ, డోరు నెం.1-102రు కాపురస్తులు (లేటు) నేలటూరి రాయప్ప గారి భార్య **నేలటూరి సలోమి** (సెల్:**8328473045**) అను నేను తెలియజేయునది ఏమనగా- నా భర్త నేలటూరి రాయప్ప (నెం.**JC7247694**) ఇండియన్ ఆర్మీలో పనిచేసి రిటైర్ అయిన అనంతరం ది.14-09-2025న మరణించినారు. అయనకు చెందిన ఇండియన్ ఆర్మీ పిపిఓ నెం.**23720040015**3 మరియు **డిస్‌ఛార్జ్** బుక్ ఒరిజినల్స్‌ను ది.15-11-2025న గుంటూరు సిటీలోని అమరావతి రోడ్డు నుండి గోరంట్లకు వెళ్లుచుండగా మార్గమధ్యలో పోగొట్టుకున్నాను. ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

సీసీఐ నిబంధనలు మార్చాలి

- పత్తికి రూ.12వేలు మద్దతు ధర ప్రకటించాలి
- ముప్పాళ్ల నాగేశ్వరరావు, కేవీవీ ప్రసాద్

గుంటూరు లోని సీసీఐ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న ముప్పాళ్ల నాగేశ్వరరావు, కేవీవీ ప్రసాద్, జంగాల అజయ్‌కుమార్, మాల్యాద్రి, అరుణ్‌కుమార్ తదితరులు

విశాలాంధ్ర-గుంటూరు సిటీ : పత్తి కొనుగోలుకు సీసీఐ విధించిన నిబంధనలు మార్చాలని, పత్తికి వెంటనే క్వింటా కు రూ.12వేలు మద్దతు ధర ప్రకటించాలని సీపీఐ జాతీయ సమితి సభ్యులు ముప్పాళ్ల నాగేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ, ఏపీ రైతు సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఏపీ పత్తి రైతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి డి.శ్రీనివాస్ అధ్యక్షతన గుంటూరులోని సీసీఐ కార్యాలయం వద్ద బుధవారం ధర్నా జరిగింది. ఈ సందర్భంగా ముప్పాళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో రైతుల పరిస్థితి దారుణంగా ఉందన్నారు. ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్‌లో తుఫాన్‌లు, అధిక వర్షాలు కారణంగా, తెగుళ్ళ వలన పంట దిగుబడి తగ్గి, పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవడం వలన రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. రైతుల కష్టాలను పట్టించుకోకుండా సీసీఐ తేమ శాతం పేరుతో పత్తిని తిరస్కరించడం అన్యాయం తప్ప మరేమీ కాదన్నారు. మార్కెట్ యార్డుల్లో కొనగోలు చేసే పత్తిని 10 సంవత్సరాల నుంచి డైరెక్టుగా మిల్లుల ద్వారా కొనుగోలు చేయడం వలన పత్తి రైతులు అనేక విధాలుగా ఇబ్బందులు పడుతున్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు తెచ్చే పత్తికి రవాణా చార్జీలు భరించవలసి వస్తుందన్నారు. మార్కెట్ యార్డుల నుంచి జిన్నింగు మిల్లులకు తోలే ఖరీదును కూడా రాష్ట్ర ప్రభుత్వం భరించలేకపోతుందా అని ప్రశ్నించారు. రైతుకు రూ.20వేలు ఉదారంగా ఇస్తున్నామని చెప్పుకుంటున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, మార్కెట్ యార్డులలో పత్తి కొనుగోలు చేసేందుకు అంత కష్టమెందుకొచ్చిందని ప్రశ్నించారు. కనీసం రవాణా చార్జీలు కూడా భరించడం చేతగాక పత్తిని మిల్లులకు తరలించమంటారా.. అని ప్రశ్నించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పరం బాధ్యతల నుండి తప్పించుకుంటూ రైతులను నష్టాల్లోకి నెట్టేశాయని తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రంలో రైతాంగం ఎదర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని లేకుంటే భారీ రైతు ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో నాలుగున్నర లక్షల హెక్టార్లలో పత్తి పంటను రైతులు సాగు చేస్తున్నారు. కర్నూలు, ప్రకాశం, గుంటూరు, పల్నాడు, ఎన్టీఆర్ జిల్లాలో పత్తి అత్యధికంగా సాగవుతుందన్నారు. కేవలం 30 సెంటర్లలోనే సీసీఐ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించింది. వీటిలో 26 కేంద్రాలలో మాత్రమే కొనుగోలు జరుగుతుందని అధికారులు చెపుతున్నారు. కారణమేమంటే తగిన బయ్యర్లు లేరని అధికారులు చెపుతున్నారు. ఈ పరిస్థితి విచిత్రంగా ఉందన్నారు. పత్తిని కొనుగోలు చేయడానికి తగిన బయ్యర్లు లేని స్థితిలో ప్రభుత్వం ఉందని విమర్శించారు. కొన్ని ప్రాంతాలలో రైతులు 100 నుంచి 120 కిలోమీటర్ల వరకు వెళ్ళి పత్తిని అమ్ముకోవాల్సి వస్తుందన్నారు. దీంతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే పత్తి పండించే ప్రాంతాలలోని అన్ని నియోజకవర్గ కేంద్రాలలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సీసీఐ విధించిన నిబంధనలు సడలించి తేమ శాతం 18 శాతం ఉన్నప్పటికీ మద్దతు ధరకు కొనుగోలు చేయాలని, డా.యం.యస్.స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం కేంద్రం ప్రభుత్వం క్వింటా పత్తికి మద్దతు ధరను రూ.12 వేలుగా నిర్ణయించి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ మాట్లాడుతూ పత్తి కొనుగోళ్లలో సీసీఐ నిబంధనలు రైతాంగానికి నష్టం కలిగిస్తున్నాయన్నారు. అధిక తేమ శాతం పేరుతో సీసీఐ కేంద్రాలు కొనుగోళ్లు తిరస్కరిస్తుండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. యాప్ పేరుతో రైతాంగాన్ని అబ్బందులపాలు చేయవద్దని సూచించారు. ప్రస్తుతం రైతులు తమ ప్రత్తిని ప్రైవేటు వ్యాపారులకు క్వింటాకు రూ.5వేల నుంచి రూ.6వేలకు అమ్ముకోవాల్సి వస్తోంది. ఇది రైతాంగానికి భారీ దెబ్బ అని మండిపడ్డారు. రాష్ట్రంలో రైతులు పండించిన ఏ పంటకు గిట్టుబాటు ధరలు లేవని విమర్శించారు. ధర్నా అనంతరం ప్రత్తి రైతుల డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సీసీఐ జనరల్ మేనేజర్ రాజేంద్ర షా కి నేతలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ గుంటూరు జిల్లా కార్యదర్శి కోట మాల్యాద్రి, గుంటూరు నగర కార్యదర్శి ఆకిటి అరుణ్ కుమార్, రైతు సంఘం నాయకులు కొల్లి రంగారెడ్డి, పచ్చల శివాజీ, ప్రకాశం, పల్నాడు, గుంటూరు జిల్లాల నుండి పత్తి రైతులు, రైతు సంఘం కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సీసీఐ కార్యాలయంలో జనరల్ మేనేజర్ ఛాంబర్ ముందు ధర్నా చేస్తున్న ముప్పాళ్ల నాగేశ్వరరావు, కేవీవీ ప్రసాద్, జంగాల అజయ్ కుమార్, మాల్యాద్రి, అరుణ్‌కుమార్

నెస్లె నిధులతో టాయిలెట్స్ నిర్మాణం

విశాలాంధ్ర-తాడేపల్లి : తాడేపల్లి జడ్పీ హైస్కూల్, వడ్డేశ్వరం జడ్పీ హైస్కూల్‌లలో నెస్లె కంపెనీ వారి సీఎస్ఆర్ నిధులతో నూతనంగా నిర్మించిన టాయిలెట్స్‌ను అందుబాటులోకి తెచ్చారు. తాడేపల్లిలో రూ.12 లక్షలు, వడ్డేశ్వరంలో రూ.8 లక్షల వ్యయంతో మంత్రి నారా లోకేష్ సూచనల మేరకు నెస్లె కంపెనీ వారి సీఎస్ఆర్ నిధులతో అత్యాధునిక సౌకర్యాలతో వీటిని నిర్మించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు మంత్రి నారా లోకేష్‌కు, నెస్లె కంపెనీ వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నెస్లె కంపెనీ జనరల్ మేనేజర్ వసీం, ఆంధ్రప్రదేశ్ స్వచ్ఛఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ ఆరుద్ర భూలక్ష్మి, హెచ్ఎం జోజప్, టీడీపీ పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకటరావు, రాష్ట్ర అటవీ శాఖ డైరెక్టర్ జి.నాగేశ్వరరావు, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ తాడిబోయిన భాస్కర్, తాడేపల్లి మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు బొర్రా కృష్ణవందన, ఇట్టా పెంచలయ్య, దొంతిరెడ్డి సాంబి రెడ్డి, తాడిబోయిన గోపి, తురక దుర్గారావు, ఎస్కే అమీర్, విమల్ కుమార్, అన్నెం కుసుమ, కొయ్యగూరు మహాలక్ష్మి, పుష్పాంజలి, బక్క లావణ్య, ఎస్కే బాజీ, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా ధాన్యం కొనుగోలు

విశాలాంధ్ర-కాకుమాను : మండలంలోని కాకుమాను, పెద్దివారిపాలెం గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మండల వ్యవసా యశాఖ అధికారి సుధాకర్ నిర్వహించారు. మండలంలో ముమ్మరంగా ధాన్యం కొనుగోలు జరుగుతున్నట్లు చెప్పారు. మండల వ్యాప్తంగా 1864 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయటం జరిగిందన్నారు.

ఓవరాల్ ఛాంపియన్ జేకేసీ కళాశాల

- రన్నరప్‌గా ఏఎన్‌యూ ఆర్ట్ కళాశాల

విశాలాంధ్ర-మంగళగిరి : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అంతర కళాశాలల యువజన ఉత్సవాలు బుధవారంతో ఘనంగా ముగిశాయి. మూడు రోజుల పాటు జరిగిన ఉత్సవాలలో అత్యంత ప్రతిభను కనబరిచి ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌గా జేకేసీ కళాశాల కైవసం చేసుకుంది. తర్వాత స్థానంలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఆర్ట్స్, కామర్స్ అండ్ లా కళాశాల రన్నర్ అప్‌గా నిలిచింది. నృత్యాలు, సంగీత ప్రదర్శనలు, జానపద కళారూపాలు, నాటకాలు, చిత్రలేఖనం, క్విజ్ వంటి అనేక విభాగాల్లో విజేతలకు ప్రత్యేక అతిథి రియాలిటీ షో ఢీ డ్యాన్సర్ పండు మాస్టర్, ముఖ్యఅతిథి వర్సిటీ ఉపకులపతి ఆచార్య కె.గంగాధర్ రావు, విశిష్ట అతిథులు వర్సిటీ రెక్టార్ ఆచార్య ఆర్.శివరాంప్రసాద్, రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం తదితరులు బహుమతులు అందజేశారు.

ఉన్నత లక్ష్యాలతో... అత్యున్నత శిఖరాలను అధిరోహించాలి: పండు మాస్టర్

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, అనుబంధ కళాశాలల్లో విద్యను అభ్యసించడం గొప్ప సువర్ణ అవకాశమని అన్నారు. ఉన్నత లక్ష్యాలతో నిరంతర సాధన చేస్తూ అత్యున్నత శిఖరాలను అధిరోహించాలనీ సూచించారు. విద్యార్థులుగా కళాశాల రోజులను సద్వినియోగం చేసుకోవాలని, మంచి సువర్ణ అవకాశాన్ని కోల్పోవద్దని అన్నారు. విద్యార్థులు అందరూ విద్యా విషయక అంశాలలో పరస్పరం ప్రోత్సహించుకోవాలని సూచించారు. అమ్మాయిలకు గుర్తింపును తెచ్చేది, సపోర్ట్ చేసేది అబ్బాయిలేనని ఉత్తేజాన్ని నింపే ప్రసంగాన్ని కొనసాగించారు. తాను ఐటీ కళాశాలలో చదువుకున్నానని, డాన్స్, నటనపై మక్కువతో కళా రంగంలోకి ప్రవేశించినట్లు చెప్పారు. యువజన ఉత్సవాల కోఆర్డినేటర్ ఆచార్య ఎస్.మురళీ మోహన్ మూడు రోజుల నివేదికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డీ ఆచార్య ఆర్‌వీఎస్ఎస్ రవికుమార్, పాలక మండలి సభ్యులు ఆచార్య కె.సుమంత్ కుమార్, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.వీరయ్య, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య లింగరాజు, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య తేజో మూర్తి తదితరులు హాజరయ్యారు.

గ్రావెల్ తవ్వకాలపై విజిలెన్స్ అధికారులు దాడి

విశాలాంధ్ర-ఫిరంగిపురం: మండలంలోని అమీనాబాద్ గ్రామంలో అనుమతి లేని గ్రావెల్ తవ్వకాలపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు మంగళవారం రాత్రి దాడులు నిర్వహించారు. గ్రామంలో కొద్దిరోజులుగా గ్రావెల్ తవ్వకాలు పెద్దఎత్తున జరుగుతున్నాయని గ్రామ ప్రజల ద్వారా సమాచారం తెలుసుకున్న స్థానిక రెవెన్యూ అధికారులు, విజిలెన్స్ అధికారులు గ్రావెల్ తవ్వకాల ప్రదేశానికి వెళ్లి తనిఖీలు నిర్వహించారు. విజిలెన్స్ అధికారులు సీజ్ చేసిన ఒక జేసీబీ వాహనాన్ని రెవిన్యూ అధికారులు స్థానిక పోలీస్ స్టేషన్‌కు బుధవారం తరలించారు.

కోటి సంతకాలతో ప్రజల నిరసన

విశాలాంధ్ర-మంగళగిరి : మెడికల్ కాలేజీలు, ప్రభుత్వ ఆసుపత్రుల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్‌జగన్ పిలుపు మేరకు మంగళగిరి నియోజకవర్గంలో 66,380 సంతకాలు సేకరించి గుంటూరు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ కార్యాలయానికి పంపించారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్ దొంతిరెడ్డి వేమారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు ఆధ్వర్యంలో సంతకాల పత్రాలను ఆత్మకూరు పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా గుంటూరుకు తరలించారు. చంద్రబాబు ఇప్పటికైనా ప్రైవేటీకరణ నిర్ణయం వెనక్కి తీసుకోవాలని పేర్కొన్నారు. ఆత్మకూరు గ్రామంలో విస్తృతంగా సంతకాలు సేకరించిన నాయకులకు రూ.10వేల ప్రోత్సాహక బహుమతి అందజేశారు. బుర్రముక్కు వేణు గోపాల స్వామిరెడ్డి, నాలివెంకటకృష్ణ, తాడిబోయిన శివగోపయ్య, షేక్ మహబూ పాల్గొన్నారు.

నిడమర్రు తెలుగు బాప్టిస్ట్ చర్చికి సిమెంట్ బస్తాల వితరణ

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి మండలం నిడమర్రు గ్రామంలోని తెలుగు బాప్టిస్ట్ చర్చి స్లాబ్ నిర్మాణానికి అవసరమైన సిమెంట్ బస్తాలను మంత్రి, స్థానిక శాసనసభ్యులు నారా లోకేష్ స్ఫూర్తితో అందజేయడం పట్ల తెలుగు బాప్టిస్ట్ చర్చ్ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం నిడమర్రు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల హరిదాసు మొత్తం రూ.60 వేల విలువ గల సిమెంట్ బస్తాలను చర్చి ప్రతినిధు లకు స్లాబ్ నిర్మాణం నిమిత్తం అందించారు. తెలుగు బాప్టిస్ట్ చర్చి నిర్మాణంలో భాగంగా పనులు వేగవంతం అయ్యేందుకు మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో ఈ సహాయ చర్య చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు బాప్టిస్ట్ చర్చి ఫాదర్ రెవరెండ్ సిహెచ్ సత్యప్రకాష్, గ్రామ అధ్యక్షులు కుర్రా బ్రహ్మం, గాదె లక్ష్మారెడ్డి, కట్టేపోగు అశోక్‌కుమార్, కట్టేపోగు విజయ్‌కుమార్, దాసరి దాసు, కర్రీ పరిశుద్ధరావు, వాడకొప్పు ఆనంద్, గొల్లపూడి రవికుమార్, గాజులవర్తి వీరయ్య, కె.శేఖర్, పికా దాస్, పిల్లి రత్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఐఎన్‌టీఎస్ఓ పరీక్షల్లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్ పరీక్షల్లో స్థానిక బుర్రిపాలెం రోడ్డులోని శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు 410 స్థానాలు కైవసం చేసుకున్నట్లు ఆ పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మీపతి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం పాఠశాల ప్రాంగణంలో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ లక్ష్మీపతి మాట్లాడుతూ ఐఎన్‌టీఎస్ఓ వారు ఇటీవల వెలువరించిన మొదటి లెవల్ ఫలితాల్లో ఎంటీఎస్ఓలో 92 మంది విద్యార్థులు, ఎస్టీఎస్ఓలో 96 మంది విద్యార్థులు, జీటీఎస్ఓలో 97, ఏటీఎస్ఓలో 22, ఈటీఎస్ఓలో 103 మొత్తం 410 మంది విద్యార్థులు సెకండ్ లెవల్‌కి ఎంపికయినట్లు తెలిపారు. ఆర్ఐ అప్పాజీ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రెండో లెవల్ నందు ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలబడి ల్యాప్‌టాప్, ట్యాబ్ గెలుచుకుంటున్నందుకు చాలా గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ గోపీ పాల్గొని విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.

మాల గెజిటెడ్ అధికారులు అసోసియేషన్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: మాల గెజిటెడ్ అధికారుల అసోసియేషన్, (మాల్ గోవా) గుంటూరు జిల్లా సాధారణ సమావేశం స్థానిక ఏసీ లా కాలేజీలో రాష్ట్ర అధ్యక్షులు జంగం విజయానంద్ అధ్యక్షతన బుధవారం జరిగింది. సమావేశంలో, సంఘ నియమావళి ప్రకారం, సభ్యులందరూ పాల్గొని, ప్రజాస్వామ్య పద్ధతిలో గుంటూరు జిల్లా కొత్త కార్యవర్గంగా ఎన్నుకోబడినట్లు ఎన్నికల అధికారి రాష్ట్ర సెక్రటరీ జనరల్ పాలకాటి రామకృష్ణ ప్రకటించారు. అధ్యక్షులుగా తెనాలి ప్రకాష్ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కూచిపూడి నెహ్రు బాబు, అసోసియేట్ ప్రెసిడెంట్ గా బాచు ప్రవీణ్ కుమార్, జనరల్ సెక్రెటరీగా చెరుకూరి జాన్ మణికుమార్, ఉపాధ్యక్షులుగా దాసరి కోటయ్య, పుల్లగూర శామ్యూల్ పాల్, కర్రీ సుధాకర్, తమలపాకుల బుల్లయ్య లు ఎన్నికైనట్లు పేర్కొన్నారు. జాయింట్ సెక్రెటరీ గుంటి ప్రకాష్, పచ్చల కుమార్ రాజా, బెజ్జం రవి కుమార్, ఎద్దు రత్నరాజు, ట్రెజరర్ గా కాలే వెంకటేశ్వర్లు, ఉమెన్ సెక్రటరీగా కొమ్మర్ల ఝాన్సీ రాణి, నీలం రమణ, తెనాలి జోష్ మేరీ, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా గౌతం ప్రసన్న, పి.నమ్రత్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి తెలిపారు. సంఘ అభివృద్ధి, సభ్యుల సంక్షేమం, మాల్ గోవా లక్ష్యాల సాధనలో నూతన కార్యవర్గం మరింత కృషి చేయాలని, సభ్యులందరూ కొత్త కార్యవర్గానికి తమ పూర్తి సహకారం అందించాలని జంగం విజయానంద్ కోరారు.

స్వర్ణకార సంఘానికి 'వెంకటరమణ' విశేష కృషి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గత పది సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ విశ్వ బ్రాహ్మణ స్వర్ణకార సంఘ బలోపేతానికి ఆ సంఘ సెక్రటరీ తిరువళ్లూరి వెంకటరమణ విశేష కృషి చేస్తున్నారని ఆ సంఘం నాయకులు పేర్కొన్నారు. స్థానిక పట్నంబజారులోని గోల్డెన్ ప్లాజాలో తిరువళ్లూరి వెంకట రమణ (42 సంవత్సరాలు)పుట్టినరోజు వేడుకలు బుధవారం ఆ సంఘం నాయకుల నడుమ ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆ సంఘ నాయకుల సమక్షంలో వెంకటరమణ కేక్ కట్ చేసి పంచిపెట్టారు. సంఘ నాయకులందరూ వెంకటరమణకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గుంటూరు పట్టణ స్వర్ణకార సంఘం సీనియర్ నాయకులు కసుకుర్తి రాధాకృష్ణమూర్తి, మాజీ అధ్యక్షులు సయ్యద్ ఇబ్రహీం బాషా మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ఈ సంఘానికి ఎలక్షన్లు నిర్వహించటం గానీ లేదా సంఘాన్ని బలోపేతం చేయటంలో గానీ ఇలా సంఘానికి ఏ అవసరత వచ్చినా నేనున్నానంటూ ముందుండే వ్యక్తి వెంకటరమణ అని కొనియాడారు. వెంకటరమణకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో విశ్వకర్మ యువజన సంఘం మాజీ కార్యదర్శి గోపీకృష్ణ, హ్యూమన్ రైట్స్ నాయకులు మయబ్రహ్మాచారి, బీజేపీ 8వ మండల అధ్యక్షులు యానం శ్రీనివాసరావు, సంఘ సభ్యులు వి.సూరిబాబు, బాబా ఖాన్, షేక్.షఫీ, ఎస్ఎస్ మణి, మోహన్, బాబు, శివప్రసాద్, సురేష్, డి.సత్యన్నారాయణ, నాగూర్, సయ్యద్ జానీ తదితరులు ఉన్నారు.

CHANGE OF NAME

I, **SANKARASETTY UDAY BHASKARUDU** (Old Name), S/o. **SANKARASETTY BRAMHUM**, Resident of Door No.32-19-1618, Plot No.502, M3 Enclave, 7/5th Lane, Sri Nagar, Guntur, Guntur District, Andhra Pradesh - 522002. I have changed my name as **SANKARASETTY UDYA BHASKERUDU** (New Name) S/o. **SANKARASETTY BRAMHUM**. Hereafter my name is known as **SANKARASETTY UDYA BHASKERUDU** (New Name) S/o. **SANKARASETTY BRAMHUM**.

కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ సమస్యలను పరిష్కరించాలి

- కమిషనర్‌కు విజ్ఞప్తి చేసిన ఏపీ ఎంసీఏ నాయకులు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : వైద్య ఆరోగ్యశాఖలో సీహెచ్ఓలుగా పని చేస్తున్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఉద్యోగుల న్యాయమైన సమస్యలను మానవత్వంతో ఆలోచించి పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ అసోసియేషన్ (ఏపీ ఎంసీఏ) సెక్రటరీ సందీప్ కుమార్, కో-ఆర్డినేటర్ వినోద్, ఎన్టీఆర్ జిల్లా నాయకులు హెల్త్ మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ వీరా పాండ్యన్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం ఏపీఐఐసీ బిల్డింగ్‌లో ఆయ నను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ నేపథ్యంలో రూ.30వేలు బేసిక్ జీతం, రూ.10 వేలు ఇన్సెంటీవ్స్ జీతంలో స్ట్రక్చర్స్‌లో మార్పు చేయాలని కోరారు. అలాగే 8పీఎం ఎఫ్ఆర్ఎస్‌ను తొలగించాల న్నారు. ఎన్టీఆర్ జిల్లా నాయకులు వర్షిణి, నీలిమ, నవీన్, విజయనగరం జిల్లా నాయకులు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి ఏ మారుతి వరప్రసాద్

విశాలాంధ్ర-చిలకలూరిపేట: ఖరీఫ్ సీజన్ లో 50 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేస్తామని, అందుకు గాను 6 కొట్ల70లక్షల గోనె సంచులు అందుబాటులో ఉంచుతామని చెప్పి ఆచరణలో రాష్ట్రప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, కనీసం గోనె సంచులను రైతాంగానికి అందించడంలో తీవ్రంగా విఫలమవుతుందని, రైతుల ఉసురు తగులుతుందని రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వకపోతే కూటమి ప్రభుత్వం పతనం తప్పదని సీపీఐ జిల్లా కార్యదర్శి ఏ మారుతి వరప్రసాద్ కార్యదర్శి హెచ్చరించారు. బుధవారం చిలక లూరిపేట పట్టణం లోని ఎన్నార్టీ సెంటర్ కూడలిలో రైతు సమస్యలపై సీపీఐ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మారుతి మాట్లాడుతూ తేమ శాతం పేరుతోనూ, ధాన్యం రంగు మారిందని, తాలు, తప్పలు ఉన్నాయని ధాన్యం కొనుగోలు చేయకుండా అనేక కొర్రీలు పెడుతు న్నారు. కనీసం పంటను ఆరబెట్టుకోవడానికి, తడవకుండా కాపాడుకోవడానికి పట్టాలు కూడా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రం, రైతు సేవ కేంద్రం, రవాణా ఇన్ చార్జిలు,కస్టోడియన్ ఆఫీసర్లు రైస్ మిల్లర్స్‌తో కుమ్మక్కై ధాన్యం దళారులకు అమ్ముకునే విధంగా వ్యవహరిస్తున్నా రన్నారు. దీంతో 75 కేజీల బస్తాను రూ.1200 అమ్ముకొని బస్తాకు రూ.400 నుంచి 500 వరకు నష్టపోతున్నారని తెలిపారు. ధాన్యంతో పాటు పత్తి కొనుగోలు విషయంలో పీ యం యాప్, సీం యం యాప్ ల పేరుతో అనేక ఇబ్బందులు పెడుతున్నారని రాష్ట్రంలో 2.50 లక్షల హెక్టార్లలో మొక్కజొన్న సాగిందిని సుమారు 13లక్షల దిగుబడి వస్తుందని అధికారుల అంచనా. మద్దతు ధర క్వింటాలుకు రూ.2400 ఉన్నప్పటికీ వ్యాపారులు మార్కెట్లో రూ.1600 నుంచి రూ. 1700 మధ్యలో కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. వ్యవసాయ, ఉద్యానవన పంటలతోపాటు ఆక్వా రైతులు పరిస్థితి కూడా దయనీయంగా మారింది. ఎగుమతి, దిగుమతి విధానాలు స్వదేశీ రైతంగంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. దేశ రైతాంగానికి నష్టం చేసే విధానాల్ని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నాయని మండి పడ్డారు. ప్రతి కౌలురైతుకు అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.20 వేలు అందజేస్తా మని అనేక వాగ్దానాలు చేశారు. వీటిలో ఏ ఒక్కటీ అమలు చేయలేదని విమర్శిం చారు. కూటమి సర్కారు అధికారంలోకి వచ్చిన తర్వాత గతంలో ఉన్న ఉచిత పంటల బీమా పథకం ఎత్తివేసి స్వఛరేద పంటల భీమా పథకాన్ని ప్రవేశపెట్టడంతో భీమా ప్రీమియం భారంగా ఉండటం వలన ఎక్కువ మంది రైతులు బీమా పథకంలో చేరలేక పోయారని పేర్కొన్నారు. ప్రక ృతి వైపరీత్యాలు వల్ల పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులకు బీమా పరిహారం దక్కే అవకాశం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి డిమాండ్ల పరిష్కారానికి కృషి చేయాలని కోరుతున్నామన్నారు. సీపీఐ ఏరియా కార్యదర్శి తాళ్లూరి బాబురావు మాట్లాడుతూ ధాన్యం, మొక్కజొన్న, పత్తి పంటల మద్దతు ధరలకు అదనంగా రాష్ట్రప్రభుత్వం బోనస్ కలిపి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ పట్టణ కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ సుభాని, ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి దాసరి వరహాలు, వేలూరు గ్రామ కార్యదర్శి ఎల్లికా శ్రీనివాసరావు, వేలూరు సర్పంచ్ బొంత తిరుపతయ్య, నానా, నన్నే, చంద్ర కొండలరావు, గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి శ్రీను నాయక్, ఏఐవైఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి మల్లికార్జున్, పట్టణ కన్వీనర్ బి రాంబాబు నాయక్, చౌటుపల్లి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

రైతులను తక్షణమే ఆదుకోవాలి

విశాలాంధ్ర-నరసరావుపేట : రైతులు పండించిన పంటకి గిట్టుబాటు ధర కల్పిం చాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసారాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు పల్నాడు జిల్లా నరసరావుపేట మార్కెట్ యార్డు వద్ద బుధవారం సీపీఐ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి కాసా రాంబాబు మాట్లాడుతూ స్వామినాథన్ కమిటీ సిఫార్సులను అమలు చేయాలని, రైతుల పండించిన పంటకి గిట్టుబాటు ధర కల్పించాలని, పత్తి రైతులను తక్షణమే ఆదుకోవాలని, మోద తుఫాన్‌కి నష్టపోయిన వరి రైతులను తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని పక్షాన పెద్ద ఎత్తున సీపీఐ రైతు సంఘం ఆధ్వర్యంలో మరిన్ని పోరాటాలు నిర్వ హిస్తామని మార్కెట్ యార్డుల వద్ద సీపీఐ కేంద్రాలను ఏర్పాటు చేయాలని రైతులను ఆదుకోవాలని రైతులు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. రైతు సంఘం అధ్యక్షులు సత్యనారాయణ రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బోనస్ కలిపి కొనుగోలు చేయాలని అదే విధంగా ఆత్మహత్యలు చేసుకున్న రైతుల కుటుం బాలను తక్షణమే నష్టపరిహారం ఐదు లక్షల రూపాయల కుటుంబానికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాకు సీపీఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, పట్టణ కార్యదర్శి ఎస్కె చిన్న జాను సైదా, సీపీఐ నాయకులు జమ్మలమూడి వెంకటేశ్వర్లు, కోయి శీను, రైతు సంఘం నాయకులు చిట్యాల శ్రీనివాస్ రెడ్డి, గౌస్ మస్తాన్‌వలి గురుస్వామి, ప్రసాదు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

దేవాలయాల్లో చోరీ

విశాలాంధ్ర- సత్తెనపల్లి : సత్తెనపల్లి పట్టణం నడి బొడ్డులోని రెండుఆలయాల్లో దొంగలు చొరబడి హుండీలను దోచుకొన్న సంఘటన మంగళవారం రాత్రి జరిగింది. పోలీస్‌ల కథనం ప్రకారం సత్తెనపల్లిలో ఐదు లాంతర్ల సెంటర్ లో, అచ్చంపేట రోడ్‌లోని రెండు ఆలయాల్లో చోరీ జరిగింది. రెండు ఆలయాల్లో హుండీలు కట్ చేసి దొంగలు నగదు దోచుకెళ్లినట్లు తెలిసింది. శివాలయం, వేణుగోపాల స్వామి ఆలయంలో అర్ధరాత్రి చోరీకి పాల్పడిన ఉంటారని భావిస్తున్నారు. హుండీలను కటర్లతో కట్ చేసి సుమారు ఒక లక్ష ముప్పై వేల రూ.లు నగదు అపహరణ దొంగిలించి ఉంటారని అనుమానిస్తున్నారు.

ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుకరణ దుర్మార్గపు చర్య : మురళీధర్ రెడ్డి, బొల్లా

విశాలాంధ్ర - వినుకొండ : వైసీపీ హయాంలో ఏర్పాటైన 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను నేడు కూటమి ప్రభుత్వం ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేయడం దుర్మార్గపు చర్య అని వైసిపి నియోజకవర్గ పరిశీలకులు ఎనుమల మురళీధర్‌రెడ్డి, పీఏసీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే బ్రహ్మ నాయుడు అన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయడాన్ని వ్యతిరేకిస్తూ వైసీపీ రాష్ట్రవ్యాప్తంగా కోటి సంతకాల సేకరణలో భాగంగా వినుకొండ నియోజకవర్గంలో సేకరించిన 63 వేల పైచిలుకు సంతకాల పత్రాలను బాక్సుల్లో భద్రపరిచి, ప్రత్యేక వాహనం ద్వారా బుధవారం వైసీపీ పల్నాడు జిల్లా కార్యాలయానికి పంపారు. ఈ సందర్భంగా వైసీపీ కార్యాలయం నుండి లాయర్స్ స్ట్రీట్ మీదుగా స్థానిక నరసరావుపేట ఆర్ అండ్ బి రోడ్డు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో నియోజకవర్గం లోని వైసీపీ మండల కన్వీనర్లు, వైసీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, వైయస్సార్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిశీలకులు మురళీధర్ రెడ్డి, స్థానిక మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ. ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజల నుండి మహా స్పందన వచ్చిందని, దీన్ని కూటమి ప్రభుత్వం తప్ప, అన్ని రాజకీయ పార్టీలు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తున్నాయని వారన్నారు. వైసిపి హయాంలో జగన్మోహన్ రెడ్డి విద్య, వైద్యానికి పెద్దపీట వేశారని, ఆరోగ్యశ్రీ, నాడు - నేడు కార్యక్రమంలో భాగంగా విద్యా వ్యవస్థలో మంచి ఫలితాలు వచ్చాయని వారన్నారు. వసతి దీవెన, విద్యా దీవెన వంటి కార్యక్రమాలకి వేలకోట్లు ఖర్చు చేయడం జరిగిందని, నేడు ఆ పథకాలన్నింటినీ కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని వారు విమర్శించారు. స్వాతంత్ర్యం ఏర్పడ్డ నాటినుండి రాష్ట్ర మొత్తం మీద 11 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఏర్పాటు కాగా, వైసిపి ఐదేళ్ల పాలనలో 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు కేంద్ర అనుమతి తెచ్చి ఏర్పాటు చేయగా, అందులో 7 మెడికల్ కాలేజీలు పూర్తయ్యాయన్నారు. నేడు మిగతా మెడికల్ కాలేజీలు నిర్మాణాలు పూర్తి చేయకుండా వ్యక్తిగత స్వార్థం కోసం కాలేజీలను ప్రైవేటుపరం చేయ, తలపెట్టడం పేద విద్యార్థుల బ్రతుకుల్లో విషం చిమ్మటమేనని వారు ఘాటుగా విమర్శించారు. ఇక ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైసీపీ ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్ర వ్యాప్త కోటి సంతకాల సేకరణకు, కోటి సంతకాలు పైగా మద్దతు పత్రాలు వచ్చాయన్నారు. వీటన్నింటినీ రాష్ట్ర గవర్నర్‌కు అందజేయడం జరుగుతుందని మురళీధర్ రెడ్డి, బొల్లా బ్రహ్మనాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు పగడాల వెంకటరామిరెడ్డి దండు చెన్నయ్య, అమ్మి రెడ్డి అంజిరెడ్డి, ఎంఎన్ ప్రసాద్, జడ్పిటిసిలు చౌడయ్య, రాజా, బొల్లాపల్లి ఎంపీపీ పి గురవయ్య, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు అనంతలక్ష్మి, టి రమణమ్మ, వైసీపీ మండల కన్వీనర్లు కొత్తమాసు శివ, కే నారాయణరెడ్డి, కొండలు, ముప్పరాజు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

క్రోసూరు మార్కెట్ యార్డులో ధర్నా

విశాలాంధ్ర-పెదకూరపాడు: సీపీఐ ఆధ్వర్యంలో బుధవారం పత్తికి గిట్టుబాటు ధర కల్పించాలని కోరుతూ క్రోసూరు మార్కెట్ యార్డులో ధర్నా చేశారు. లాభసాటి వ్యవసాయంగా చేయాలని కోరారు. కోసూరు మండల సీపీఐ కార్యదర్శి పోతుగంటి నాగేశ్వరావు అన్నారు. మండల కేంద్రమైన కోసూరులో సీపీఐ రైతు సంఘం పిలుపుమేరకు బుధవారం క్రోసూరు నాలుగు రోడ్డు సెంటర్వే నిరసన వ్యక్తం చేశారు. ఈనాటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు గిట్టు బాటు ధర కల్పించి నకిలీ విత్తనాలు అరికట్టి రైతంగానే ఆదుకోవాలని పిలుపునిచ్చారు. యాదగిరి నాగరాజు, కాళిదాసు, వెంకయ్య, ఏడుకొండలు పాల్గొన్నారు.

సుభాని రష్యా పర్యటన విజయవంతం కావాలి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: ప్రపంచ యువజన ఉద్యమాలకు, అంతర్జాతీయ చైతన్యానికి, సమాజ మార్పులకు ఈ నెల 12వ తేదీ నుంచి వారం రోజుల పాటు రష్యా లో జరుగుతున్న వరల్డ్ డెమొక్రటిక్ యూత్ జనరల్ కౌన్సిల్ సమావేశాలు వేదికగా నిలుస్తుందని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎ మారుతీ వరప్రసాద్ చెప్పారు. ఈ సమావేశాలకు ఎంపికై రష్యా పర్యటనకు వెళుతున్న ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ సుభానిని, మారుతీ వరప్రసాద్, సీపీఐ ఏరియా కార్యదర్శి తాళ్లూరి బాబురావు, పార్టీ నాయకులతో కలసి బుధవారం ఘనంగా సత్కరించారు. భవిష్యత్తులో నిర్మించే యువజన ఉద్యమాలకు ఈ వేదిక ప్రేరణగా నిలుస్తుందని వెల్లడించారు. సుభానిని అభినందించిన వారిలో సిపిఐ పట్టణ కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల వేలూరు గ్రామ సిపిఐ కార్యదర్శి ఏలికా శ్రీనివాసరావు గ్రామ సర్పంచ్ బొంత తిరుపతయ్య, చౌటుపల్లి కోటేశ్వరరావు చౌటుపల్లి నాగేశ్వరరావు ఏఐవైఎఫ్ ఏరియా కార్యదర్శి మల్లికార్జున్, మాజీ ఎంపిటిసి బొంత సుబ్బారావు, నానా, నన్నే, మున్సిపల్ యూనియన్ నాయకులు కొమరగిరి జంచయ్య, తదితరులు పాల్గొన్నారు.

దళిత మహిళ భూమిని కొట్టేసిన..మాజీ ఎమ్మెల్యే బొల్లా

విశాలాంధ్ర - వినుకొండ : స్థానిక కారంపూడి రోడ్డు, చెక్క వాగు సమీపంలోని 309/1-3బి రెండు ఎకరాల భూమిని తన తల్లి బొప్పూడి మేరియమ్మ 1962 లో కొనుగోలు చేశారని, ఆమె తదానంతరం వారసత్వ హక్కుగా నాకు లభించిందని అప్పటినుండి 2022 వరకు భూమి మా ఆధీనంలో ఉందని, అప్పటి వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు తమ భూమి ప్రక్కన నాలుగు ఎకరాలు కొనుగోలు చేసి అక్రమంగా అధికారం అడ్డుపెట్టుకొని తమ రెండు ఎకరాలు కూడా తప్పుడు రికార్డులు స ృష్టించి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని బాధితుడు బొప్పూడి జోసఫ్ ఫ్రెండ్ కిన్టన్‌సన్ ఫిర్యాదు చేశాడు. తమ భూమిని ఆక్రమించారని అప్పటి ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడును కలసి విన్నవించుకోగా పోలీసులతో బెదిరించారని ఆరోపించాడు. చేసేది ఏమీ లేక బలహీనులైన మేము ఇప్పుడు న్యాయ పోరాటం చేస్తున్నామని, తమ భూమిని తమకు ఇప్పటికైనా ప్రభుత్వం ఇప్పించాలని, తమ వద్ద ఉన్న రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్‌తో ఉదహరిస్తూ బుధవారం వినుకొండ తహసిల్దార్ ఎం. సురేష్ నాయక్ కు ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు. బొల్లా బ్రహ్మనాయుడు ఆక్రమణ చెరలో ఉన్న మా భూమిని ఇప్పించి న్యాయం చేయవలసినదిగా కోరారు.

క్రీడల్లో ధనలక్ష్మి వ్యాయామ కళాశాల విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-ఈపూరు: ప్రతి ఒక్క విద్యార్థి పది మందిలో ఒక్కరిగా కాకుండా ఒక ప్రత్యేకత కలిగి, పట్టుదలతో ప్రయత్నించి విజయం సాధించి, పేదరికాన్ని జయించాలని ధనలక్ష్మి వ్యాయామ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చుండు వెంకటరావు అన్నారు. గుంటూరు సమీపంలోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో ఈనెల 8,9 వ తేదీల్లో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ విశ్వ విద్యాలయంలో జరిగిన అంతర్ కళాశాలల బాస్కెట్ బాల్ పురుషుల విభాగంలో జరిగిన పోటీలలో మొత్తం ఏడు జట్లు పాల్గొనగా ధనలక్ష్మి వ్యాయామ కళాశాల ప్రథమ స్థానం సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చుండు వెంకటరావు బుధవారం తెలిపారు. విద్యార్థులు చదువుతో సమానంగా క్రీడలలో రాణించి నప్పుడే భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని,క్రీడలు జట్టు భావం, క్రమశిక్షణ, పట్టుదల వంటి విలువలను మనలో పెంపొంది స్తాయని తెలపారు. విజయం సాధించిన విజేతలను కళాశాల చైర్మన్ మేదరమెట్ల రామ శేషగిరిరావు, డైరెక్టర్ దరువూరి శ్రావ్య, అధ్యాపకులు ఆర్ బలరాం నాయక్, సిహెచ్ అరవింద్, ఎం దాసు, సాయి ప్రసాద్‌లు అభినందించారు.

భూ వివాదరహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం : చీఫ్ విప్ జీవి

విశాలాంధ్ర-వినుకొండ: రాష్ట్రంలోని చిన్న సన్నకారు రైతులకు ప్రయోజనం కలిగే విధంగా 10 లక్షలు లోపు వారసత్వ ఆస్తి రిజిస్ట్రేషన్ కేవలం రూ.100 కల్పిస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు అన్నారు. స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాల్లో ఆర్డీవో కే మధులత అధ్యక్షతన మంగళవారం జరిగిన రెవెన్యూ సమీక్ష సమావేశానికి చీఫ్ విప్ జీవి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు ఏపీని భూ వివాద రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దరమే లక్ష్యంగా పనిచేస్తున్నారన్నారు. రెవెన్యూ సేవలు ప్రజలకు మరింత చేరువచేసే దిశగా కూటమి ప్రభుత్వం పయనిస్తుందన్నారు. 2027 డిసెంబర్ నాటికి భూముల రీ సర్వే పూర్తిచేసే విధంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు నియోజవర్గంలో సర్వే ప్రక్రియ పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులను ఆయన ఆదేశించారు. భూములు రిజిస్ట్రేషన్ జరిగిన వెంటనే జాప్యం లేకుండా ఆటోమేటిక్‌గా ముటేషన్ పూర్తి చేయాలని, పట్టాదారు పాస్ పుస్త కాలు, ఇతర సేవలకు ప్రజలను కార్యాలు చుట్టూ తిప్పుకోకుండా వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అవినీతి అక్రమాలకు తావు లేకుండా రెవెన్యూ అధికారులు భూ సమస్యలు పరిష్కరించాలని, ప్రభుత్వం నిబం ధన అతిక్రమించిన అక్రమాలకు పాల్పడిన అటువంటి అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. సమావేశంలో ప్రజా ప్రతినిధులు, తహసీల్దార్ లు, కూటమి నాయకులు, రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారం

విశాలాంధ్ర- సత్తెనపల్లి: జాతీయ, రాష్ట్ర, జిల్లా న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు ఈ నెల 13న స్థానిక కోర్టు ఆవరణలో నిర్వహించ నున్న జాతీయ లోక్‌అదాలత్ సంబంధించి సమీక్ష సమావేశం నిర్వహించారు. న్యాయధికారులు న్యాయవాదులు, పోలీసులతో ఈ సమీక్ష నిర్వహించారు. సమీక్షకు అధ్యక్షత వహించిన గుంటూరు జిల్లా రెండవ అదనపు జిల్లా న్యాయ అధికారి వై నాగరాజా మాట్లాడుతూ సత్తెనపల్లిలో సివిల్ కేసులు సుమారు 200 రాజీమార్గం ద్వారా పరిష్కరించడానికి న్యాయ వాదులు సహకరించాలన్నారు. ఈ మేరకు ఏమైనా సమస్య ఉన్నట్లయితే న్యాయాధికారులు సహకరిస్తారన్నారు. నగదుకు సంబంధించిన ఈపీలు పెద్ద సంఖ్యలో పరిష్కారానికి సహకరించవలసిందిగా కోరారు నగదు ఈపీలు పరి ష్కారంలో ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తెస్తే వెంటనే పరిష్కరిస్తామన్నారు. క్రిమినల్ కేసులు కూడా పెద్ద సంఖ్యలో రాజీ మార్గం ద్వారా పరిష్కరించడానికి ఫిర్యాదుదారులకు నిందితులకు తమ సూచనలు ఇచ్చి కౌన్సిలింగ్ నిర్వహించి సహకరించవలసిందిగా పోలీసు అధికారులను కోరారు. సమావేశంలో మూడవ అదనపు జిల్లా న్యాయ అధికారి సిహెచ్ వి ఎన్ శ్రీనివాసరావు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జియావుద్దీన్, స్థానిక న్యాయాధికారులు వి.విజయ్ కుమార్ రెడ్డి, తౌషీద్ హుస్సేన్,పి.ప్రియ దర్శిని, జె.సృజన్ కుమార్ న్యాయవాద సంఘ అధ్యక్షులు గంగూరి అజయ్ కుమార్, సబ్ డివిజన్లోని , సర్కిల్ ఇన్స్పెక్టర్ లు,ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, పలువురు సీనియర్ ,జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలను ఆదుకోండి

విశాలాంధ్ర- సత్తెనపల్లి: ఎస్సీ, ఎస్టీ పారిశ్రామిక వేత్తలకు ఇవ్వాల్సిన రాయితీలను ప్రభుత్వం వెంటనే విడుదల చేసి వారిని ఆదుకోవాలని లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) పల్నాడు జిల్లా అధ్యక్షులు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం పల్నాడు జిల్లా సత్తెనపల్లి పార్టీ జిల్లా కార్యాలయంలో అయన పాత్రికేయులతో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు ఎనిమిది వేల మంది పారిశ్రామిక వేత్తలకు నాలుగేళ్లుగా రాయితీయులు ప్రభుత్వాలు ఇవ్వకుండా నిమ్మకునీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నాయని పేర్కొన్నారు. దింతో వీరు ఆర్థికంగా ఇబ్బందులు పడుతుండట ంతో పాటు పరిశ్రమలు కుదేలవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 2013 నుంచి ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం అమలులోకి వచ్చినప్పటికీ ఆయా పారిశ్రామిక వేత్తల వెతలు మాత్రం తిరటం లేదని పేర్కొన్నారు. బడా పారిశ్రామిక వేత్తలకు భూములు, అనేక అంశాల్లో రాయితీలు ఇస్తున్న ప్రభుత్వం వీరి విషయంలో మాత్రం సీత కన్ను వేయడం శోచనీయమన్నారు. రాయితీ విడుదల చేయకపోతే ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలు ఆత్మహత్యలే శరణ్యమని అని చెబుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి రాయితీ విడుదల చేసి వారి ఆదుకోవాలని ఆయన కోరారు. సమావేశంలో నాయకులు మహంకాళి వెంకట్రావ్, షేక్.షరీఫ్, దాసరి వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

55వేల మంది సంతకాలు : మాజీ ఎమ్మెల్యే నంబూరు

విశాలాంధ్ర-పెదకూరపాడు: నియోజకవర్గంలో మెడికల్ కాలేజీల ప్రైవేటికరణకు వ్యతిరేకంగా 55 వేల మంది సంతకాలు చేసి మెడికల్ కాలేజీలను కాపాడుకోవడానికి ముందుకు వచ్చారన్నారని పెదకూరపాడు నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. బుధ వారం నియోజకవర్గంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణకి వ్యతిరేకంగా సేకరించిన సంతకాల ప్రతుల్ని జిల్లా కేంద్రానికి పంపారు. ప్రతి సంతకం డిజిటలైజ్ చేసి నేడు నియోజకవర్గం కేంద్రం నుండి జిల్లా కేంద్రానికి పంపిస్తున్నట్లు వెల్లడించారు. . జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చిన మెడికల్ కాలేజ్ లను కమీషన్స్ కోసం టీడీపీ పీపీపీ విధానం పేరుతో ప్రైవేటు వ్యక్తులకు అందజేయడం దుర్మార్గం అన్నారు.అనంతరం వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి క్రోసూరు నాలుగు రోడ్ల జంక్షన్ వరకు నాయకులు, కార్యకర్తలతో కలిసి ర్యాలీ నిర్వహించి వై యస్ రాజశేఖరరెడ్డికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు పక్కాల సూరిబాబు, వైసీపీఐ నాయకులు చిలకా చంద్రయ్య నెల్లూరు చంద్రబాబు సాయి రెడ్డి, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

దుప్పట్ల పంపిణీ

విశాలాంధ్ర-మాచర్ల : స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు మెట్టు గోవిందరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం వృద్ధులు, యాచకులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ మానవసేవయే మాధవ సేవ అన్న స్వామి వివేకానంద స్ఫూర్తితో మాచర్ల పట్టణ, పరిసరాల గ్రామ ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు అందిస్తున్నామని ముఖ్యంగా చలికాలంలో కొన్ని వందల మందికి దుప్పట్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా 30 మంది యాచకులకు దుప్పట్లు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. చర్చి పాస్టర్ గొబ్బూరి నాగేశ్వరావు గారు, మెట్టు యశ్వంత్ కుమార్ రెడ్డి, సీతయ్య, మరియు సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

రైతులకు న్యాయం చేసే వరకు పోరాటం..

సీపీఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్..

విశాలాంధ్ర - దాచేపల్లి : రాష్ట్రంలో అప్పుల పాలవుతున్న రైతులకు తగిన న్యాయం చేసే వరకు పోరాడుతామని సీపీఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పార్టీ రాష్ట్ర సమితి పిలుపు మేరకు మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం నడికూడి వ్యవసాయ మార్కెట్ యార్డు కార్యాలయం వద్ద సీపీఐ శ్రేణులు పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. ఈ సందర్భంగా షేక్ హుస్సేన్ మాట్లాడుతూ అన్నదాత పండించిన పంటకు గిట్టుబాట ధర కల్పించకపోతే రోడ్లెక్కుతామని స్పష్టం చేశారు. అందులో భాగంగానే పత్తి క్వింటాకు సీసీఐ ద్వారా రూ.12 వేల చొప్పున ఇవ్వాలన్నారు. ధాన్యం బస్తాకు రూ.3 వేల చొప్పున మద్దతు ధర కల్పించాలని పేర్కొన్నారు. పంటకు గిట్టుబాటు ధర కల్పించి లాభసాటి వ్యవసాయంగా మార్చాలన్నారు. స్వామినాథ కమిటీ సిఫార్సులను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మండల శాఖ కార్యదర్శి కొమెర వెంకట్రావు మాట్లాడుతూ తుఫాన్ల కారణంగా పంట కోల్పోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించాలన్నారు. ఏఐటీయూసీ గురజాల నియోజకవర్గ అధ్యక్షుడు వేముల వెంకటరెడ్డి మాట్లాడుతూ సీసీఐ కేంద్రాలు కూడా తమ నిబంధనలను సడలించుకొని రైతులకు తగిన మేర న్యాయం చేయాలని కోరారు. అనంతరం యార్డు సూపర్ వైజరు రామకృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు బుర్రి కృష్ణారెడ్డి, తెలనాకుల సత్యనారాయణ, పత్తిపాటి నాగరాజు, ఎడ్ల భాస్కర్, తమ్మిశెట్టి శ్రీరాములు, ఏపూరి రామయ్య, ఆనంద్ కుమార్, బత్తుల నాసరయ్య, మొగతాల సైదారావు, పరంశెట్టి రాము, షేక్ సుభానీ, ప్రజా సంఘాల నాయకుడు పోతుల వెంకటేశ్వర్లుతో పాటు పాటు పలువురు పాల్గొన్నారు.

రాజు ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర- సత్తెనపల్లి : భట్రాజు వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్‌గా రాజు బుధవారం ప్రమాణ స్వీకారంచేశారు. విజయవాడ గొల్లపూడి లో ఆంధ్రప్రదేశ్ భట్రాజు వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమికులైన పల్నాడు జిల్లాసత్తెనపల్లి కిచెందిన సరికొండ వెంకటేశ్వరరాజు ప్రమాణస్వీకార కార్యక్రమంలో సత్తెనపల్లి శాసన సభ్యులు కన్నా లక్ష్మి నారాయణ పాల్గొని అభినందనలు తెలిపారు. సరికొండ వెంకటేశ్వర రాజుకి నియోజకవర్గ నాయకులు ప్రత్యేక అభినం దనలు తెలిపి శాలువాతో అభినందనలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర జిల్లా మండల పట్టణ నాయకులు కార్యకర్తలు. భట్రాజు సంఘం నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ అధికారులు కార్పొరేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు వరాల ప్రకటించిన చంద్రబాబు : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-నరసరావుపేట: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగుల కోసం ఇంద్రధనస్సు అనే పథకాన్ని ప్రవేశపెట్టి దివ్యాంగుల కోసం ఏడు వరాలను ప్రకటించడం అభినందనీయమని ఎమ్మెల్యే డాక్టర్ అరవింద బాబు అన్నారు. విజువల్లి ఛాలెంజ్ యూత్ అసోసియేషన్, ఉమ్మడి కూటమి నాయకులు బుధవారం నరసరావుపేటలోని డాక్టర్ కోడెల శివప్రసాదరావు స్టేడియంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్వశిక్షా అభియాన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సి.డబ్ల్యు.ఎస్.ఎన్. (చిల్డ్రన్ విత్ స్పెషల్ నీడ్స్) పారా ఒలంపిక్ క్రీడలు వైభవోపేతంగా నిర్వహించారు. అనంతరం విభిన్న ప్రతిభావంతుల ర్యాలీలో పాల్గొని, పారా ఒలంపిక్ క్రీడల్లో విజయం సాధించిన దివ్యాంగ విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మ్యాజిక్ షోలు నిర్వహించారు, ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దివ్యాంగ సోదర సోదరీమణుల కోసం 'ఇంద్రధనస్సు' పేరిట ఏడు అమూల్యమైన వరాలను ప్రకటించారు. ఇవి కేవలం ప్రకటనలు మాత్రమే కాదు, ఆచరణలో పెట్టే దృఢ సంకల్పం ఉన్న హామీలు ప్రకటించారు అన్నారు. ఏడు వరాలతో దేశంలోనే దివ్యాంగ సంక్షేమంలో ఏపీ అగ్రగామిగా నిలుస్తుందని అన్నారు. నరసరావుపేట నియోజకవర్గం లోనూ ఈ పథకాలు 100 శాతం అమలు అయ్యేలా తాను కంకణం కట్టుకుని పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, టీడిపి నాయకులు నాగసరపు సుబ్బరాయగుప్తా, బిజెపి నాయకులు రామకృష్ణ, స్థానిక అధికారులు, ఉపాధ్యాయులు, దివ్యాంగ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రకటన

మహారాజశ్రీ గురజాల సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

I.A. No. 300/2025 in OS. No. 11/2020

బిట్వీన్ :

అల్లు నాగేంద్రం ...పిటీషనర్

మరియు

లింగిరెడ్డి కృష్ణా రెడ్డి మరియు వగైరాలు ...రెస్పాండెంట్స్

To,

R-4:లింగిరెడ్డి సందిని, D/o.కృష్ణా రెడ్డి, హిందువు, 27సం॥లు

R-5:లింగిరెడ్డి వినిల D/o.కృష్ణా రెడ్డి, హిందువు, 25సం॥లు.

R-6:లింగిరెడ్డి అరవింద భార్గవ రెడ్డి, S/o. కృష్ణా రెడ్డి, హిందువు, 23సం॥లు. అందరు డోర్.నెం. 16-675, అంజిరెడ్డి హాస్పిటల్ వెనుకవైపు, మంగయ్య గారి ఇల్లు, కోట హరినారాయణ గారి ఇంటి ఎదురు, పిడుగురాళ్ళ (టౌను & మం), పల్నాడు జిల్లా.

ఈదావాలో మిమ్ములను 4 నుండి 6వ ప్రతివాదులుగా చేర్చమని కోర్టువారిని కోరుతూ ఐ.ఏ. నెం.300/2025.పిటీషన్‌ను ఇందులో పిటీషనర్ ఈ పిటీషన్‌ను దాఖలుచేసి ఉన్నారు. ఈ పిటీషన్‌ను మీ స్పందనను కోరుతూ కోర్టువారు మీకు పలుమార్లు నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారి ఆదేశానుసారం ఈ పేపర్ పబ్లికేషన్ ద్వారా మీరు ది.19-12-2025న ఉ॥గం॥ 10-30ని॥లకు కోర్టువారి ఎదుట హాజరై వాదనను తెలుపుకొన వలసినదిగా కోరడమైనది. లేనియెడల మీ పరోక్షమున పిటిషన్ సంగతులు తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

యెనుముల నరసింహారెడ్డి, పిటీషనర్ తరుపు అడ్వకేట్
సెల్ : 9912955345

మహారాజ శ్రీ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, గురజాల

ఐ.పి. నెం : 67/2025

బిట్వీన్,

బలుసు బ్రహ్మయ్య ...పిటీషనర్.

మరియు

మారం కొండా మరియు 36 మంది ఇతరులు ...రెస్పాండెంట్స్

To,

1) శ్రీ మారం కొండ,S/o.రాములు,R/o.మాచర్ల,2)శ్రీ పసుమర్తి వెంకట్రామయ్య, S/o.హనుమంత రావు, R/o.మాచర్ల, 3) శ్రీ మారం చంద్ర శేఖర్, S/o. సత్యనారాయణ, R/o. మాచర్ల,4) శ్రీ కాపలవాయి లక్ష్మయ్య,S/o.హనుమంత రావు, R/o.పట్లవీడు,5) శ్రీ మేదం రామ రావు, S/o.రాములు, R/o.డోర్ నెం. 13-1-10 మాచర్ల,6) టొడ్డు శివ, S/o.నాగేశ్వర రావు, R/o.డోర్ నెం. 13-1-11, మాచర్ల,7)శ్రీ పసుమర్తి నాగభూషణం, S/o. శ్రీరాములు R/o.డోర్ నెం. 13-1-121, మాచర్ల,8)శ్రీ మొగులూరి కోటేశ్వర రావు, S/o.గురువులు,R/o. డోర్ నెం. 13-1-121, మాచర్ల, 9) గార్లపాటి గాలి రెడ్డి, S/o. వెంకట రెడ్డి, R/o. డోర్ నెం 3-4, ఓబులేశునిపల్లె, దుర్గి మండలం,10)పువ్వాడ శ్రీకాంత్, S/o.లక్ష్మి నారాయణ, R/o. డోర్ నెం.13-1-11, మాచర్ల,11)శ్రీ వీదేలా లక్ష్మి నారాయణ, S/o.పిచ్చయ్య,R/o.డోర్ నెం. 13-1-179, మాచర్ల,12)గుండా శంకర రావు, S/o. పెద సుబ్బారావు, R/o. డోర్ నెం.1-211, తుమ్మకోట,13) శ్రీపతి వెంకటేశ్వర్లు, S/o. వీరయ్య,R/o.డోర్ నెం. 3-17. కంచరగుంట, దుర్గి మండలం, 14)బలుసు యోగేశ్వర రావు,S/o.పెద లక్ష్మయ్య,R/o.డోర్ నెం. 4-2, దుర్గి, దుర్గి మండలం,15)శ్రీ కాపలవాయి చిన రాములు S/o.పెదకోటయ్య,R/o.డోర్.నెం. 1-111,దుర్గి,దుర్గి మండలం, 16)బచ్చు కనకారావు, S/o.వెంకటేశ్వర్లు, R/o. డోర్ నెం. 1-211, దుర్గి దుర్గి మండలం,17) శ్రీ మాడిశెట్టి వెంకట కృష్ణ రావు, S/o. వెంకటేశ్వర్లు,R/o. డోర్ నెం. 4-2, దుర్గి, దుర్గి మండలం, 18)భవనం వెంకట రెడ్డి,S/o. కోటిరెడ్డి R/o. డోర్ నెం. 13-2-114,, మాచర్ల,19).శ్రీ దిరిసినాల నర్సిరెడ్డి S/o.చంద్రారెడ్డి, R/o. డోర్ నెం. 3-14, శిరిగిరిపాడు,20) రంగ సాంబశివరావు, S/o. గురవయ్య R/o.డోర్ నెం. 13-1-179, మాచర్ల, 21) శ్రీ భవనారి సుబ్బారావు, S/o.నాగేశ్వరరావు,R/o.డోర్ నెం. 11-1-220,మాచర్ల,22)కొలిశెట్టి రవి,S/o. వెంకన్న,R/o. డోర్ నెం. 4-6,ముటుకూరు,దుర్గి మండలం, 23)మొగుల్లూరి శ్రీను, S/o. కృష్ణయ్య,R/o.డోర్.నెం. 13-1-221,మాచర్ల,24)వేముల యోగేశ్వరరావు,S/o.రామయ్య,R/o.డోర్.నెం. 4-15,రెంట చింతల, 25) గోసుల నాగ రాజు S/o. శ్రీను R/o. డోర్ నెం. 2-18, ముటుకూరు, దుర్గి మండలం, 26)ఉప్పు లక్ష్మి,S/o. ప్రసాద్ R/o. డోర్ నెం. 14-32, మాచర్ల,27)యక్కల వెంకట సుబ్బయ్య, S/o.కిష్టయ్య, R/o.డోర్.నెం. 2-55, త్రిపురాంతకం,28) గుడిపాటి ప్రసాద్, S/o. వెంకట లింగం, R/o. డోర్ నెం. 13-1-210, మాచర్ల,29) కర్రే రాంబాబు,S/o.వేలు,R/o. డోర్ నెం. 5-12, యర్రవరం,30)దూదేకుల భాస్కర్, S/o. మస్తాన్,R/o. డోర్ నెం. 11-111,కోయలకుంట్ల, 31)పచ్చిశెట్టి వెంకట నారాయణ, S/o.సైదులు,R/o. డోర్ నెం. 2-8, జనపాడు,32 ఏపూరి రాజా, S/o. సుబ్బయ్య, S/o. డోర్ నెం. 13-113, మాచర్ల,33) తుమ్మల శ్రీనివాస రావు,S/o.షన్ముయ్య,R/o.డోర్ నెం 13-113, మాచర్ల,34)యరామాల మల్లయ్య,S/o. కొండయ్య,R/o.డోర్ నెం. 3-1, తేరాల, దుర్గి మండలం,35)దుర్గంపూడి ఈశ్వర రెడ్డి, S/o. సీతారామిరెడ్డి,R/o. డోర్ నెం. 2-11, జమ్మలమడక, 36) రమణాలచిన బ్రహ్మయ్య,S/o.సిద్దయ్య,R/o.డోర్ నెం. 4-8, తెరల, దుర్గి మండలం.

పై నెంబర్ I.P.ని పిటిషనర్, పిటిషన్ పరిహారార్థం మీలో 1 to 36 వారల పై దాఖలుచేసి వున్నారు. పై నెంబర్ పిటీషన్ గురుంచి మీకు గల అభ్యంతరములను,మీరు స్వయముగా గానీ లేక శ్రీ కోర్ట్ వారి అన్ని ప్రశ్నలకు జవాబు ఇవ్వగల న్యాయవాది ద్వారా గాని ది.19.12.2025 న పై కోర్టువారి ఎదుట ఉ॥గం॥10-30 ని॥లకు హాజరు కావలయును. లేని యెడల పిటీషన్‌ను మీ పరోక్షమున తీర్మానం చేయబడునని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)

వాయిదా తేదీ : 19.12.2025

గండ్రకోట శ్రీనివాసరావు,
పిటిషనర్ తరుపున న్యాయవాది, మాచర్ల - 522426.

జాతీయస్థాయి ఓపెన్ కరాటే పోటీలో డా॥కె.కెఆర్ గౌతమ్ విద్యార్థి ప్రతిభ

విశాలాంధ్ర - గుడివాడ : ఇటీవల గుంటూరులో జరిగిన జాతీయ ఓపెన్ కరాటే పోటీలలో డా॥కెకెఆర్ గౌతమ్ స్కూల్ విద్యార్థి వ్యక్తిగత కుమిటి విభాగములో ప్రతిభ కనబరిచిన ఎం.హర్షిత్‌చౌదరి ద్వితీయ, బహుమతిని సాధించినట్లు ప్రిన్సిపల్స్ పి.లక్ష్మీప్రసాద్, సత్యరామ్, జ్యోతి, ప్రశాంతిలు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పోటీలలో విజయం సాధించిన హర్షిత్‌చౌదరి బహుమతిని సాధించడం గొప్ప విషయన్నారు. ఈ కార్యక్రమంలో కోచ్ ఎస్.వెంకటేశ్వరరావు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

గ్లోబల్ ప్రీమియర్‌లో ఆల్ న్యూ సెల్టోస్‌ను ఆవిష్కరించిన కియా

విశాలాంధ్ర - విజయవాడ: పెద్ద కొలతలు, మెరుగైన భద్రత మరియు అత్యాధునిక ఆవిష్కరణలతో ఎస్ యూవీ నాయకత్వాన్ని పునర్నిర్వచించే అద్భుతమైన ఉత్పత్తిని అందించాలనే దాని నిబద్ధతను కొనసాగించడం కియా ఇండియా ఈరోజు ఆల్-న్యూ కియా సెల్టోస్‌ను ప్రీమియర్ చేసింది. ఇది సెగ్మెంట్ యొక్క బెంచ్‌మార్క్ సెట్టర్ యొక్క పునరాగమనాన్ని సూచిస్తుంది. భారతదేశం యొక్క అత్యంత ఇష్టపడే ఎస్ యూ వీ లలో ఒకటి, ఇది బోల్డ్ కొత్త స్టైలింగ్, ప్రీమియం ఇంటీరియర్స్, విభిన్నమైన కస్టమర్ అవసరాలకు అనుగుణంగా బహుముఖ ట్రిమ్‌లు మరియు పవర్‌ట్రెయిన్‌లను కలిగి ఉంది. డిసెంబర్ 11వ తేదీ అర్ధరాత్రి నుండి దేశవ్యాప్తంగా బుకింగ్‌లు తెరవబడతాయి, దీని ద్వారా కస్టమర్‌లు తమ ఇష్టపడే ఇష్టమైన ఎస్ యు వి ని రూ. 25,000తో రిజర్వ్ చేసుకోవచ్చు అని కియా ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ గ్వాంగు లీ తెలిపారు. అన్ని కొత్త కియా సెల్టోస్ ఒక తరం మార్పు కంటే ఎక్కువ ఇది సెగ్మెంట్‌ను పునర్నిర్వచించాలనే కియా ఉద్దేశానికి సంబంధించిన ప్రకటన ఇదని చెప్పారు. భారతదేశంలో ప్రవేశించినప్పటి నుండి కేటగిరీ నిర్వచించే ఎస్ యూ వీ కొత్త సెల్టోస్ బెంచ్ బెంచ్ మరియు సాంకేతికతతో మరింత ధైర్యమైన బెంచ్ డిజైన్‌ను ముందుకు తీసుకువెళుతుందన్నారు. మా కస్టమర్‌ల నుండి అంతర్దృష్టులను ప్రతిబింబిస్తూ మరియు ప్రపంచ ప్రమాణాలను రాజీపడకుండా అత్యంత కొత్త కియా సెల్టోస్ అయిన బాదాస్ మళ్లీ వర్గానికి అంతరాయం కలిగిస్తుందని మరియు భారతదేశంలో కియా యొక్క దీర్ఘకాలిక నాయకత్వాన్ని బలోపేతం చేస్తుందని మేము విశ్వసిస్తున్నాము అన్నారు. కియా యొక్క అత్యంత అధునాతనమైన మరియు ప్రీమియం వేరియంట్‌లలో భాగంగా హైలైట్ చేయబడినట్లుగా ఎలివేటెడ్ ఫీచర్‌లతో నిండి ఉన్నాయని అన్నారు

ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యానికి శక్తినిస్తోన్న అమెజాన్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): అమెజాన్ స్మభవ్ సమ్మిట్ ఆరవ ఎడిషన్‌లో కీస్టోన్ స్ట్రాటజీ విడుదల చేసిన ఆర్థిక ప్రభావ నివేదిక, 2010 నుండి భారతదేశంలో అమెజాన్ చేసిన 35 బిలియన్ అమెరికన్ డాలర్ల సంచిత పెట్టుబడులు, ఉద్యోగులకు పరిహారం, మౌలిక సదుపాయాల అభివృద్ధితో సహా, భారతదేశ ఆత్మనిర్భర్ దృష్టికి గణనీయంగా దోహదపడ్డాయని వెల్లడించింది. కీస్టోన్ వెల్లడించిన దాని ప్రకారం, ఈ పెట్టుబడులు అమెజాన్‌ను భారతదేశంలో అతిపెద్ద విదేశీ పెట్టుబడిదారుగా, ఈ-కామర్స్ ఎగుమతులకు అతిపెద్ద తోడ్పాటుదారునిగా, దేశంలోని అగ్రశ్రేణి ఉద్యోగ సృష్టికర్తలలో ఒకటిగా నిలిపాయి. ఫుల్ఫిల్మెంట్ కేంద్రాలు, రవాణా నెట్‌వర్క్‌లు, డేటా సెంటర్లు, డిజిటల్ చెల్లింపుల మౌలిక సదుపాయాలు, సాంకేతిక అభివృద్ధితో సహా భౌతిక, డిజిటల్ మౌలిక సదుపాయాలను నిర్మించడానికి కంపెనీ పెద్ద ఎత్తున పెట్టుబడి పెట్టింది. కీస్టోన్ నివేదిక ప్రకారం, అమెజాన్ 12 మిలియన్లకు పైగా చిన్న వ్యాపారాలను డిజిటలైజ్ చేసి, %వి%20 బిలియన్ల సంచిత ఈ-కామర్స్ ఎగుమతులకు తోడ్పడింది, అదే సమయంలో 2024లో భారతదేశంలోని పరిశ్రమలలో సుమారు 2.8మిలియన్ల ప్రత్యక్ష, పరోక్ష, ప్రేరేపిత, కాలానుగుణ ఉద్యోగాలకు మద్దతు ఇచ్చింది.

తెలంగాణలో రూ.10 వేల కోట్లకు పైగా పెట్టుబడి పెట్టనున్న గోద్రేజ్ ఇండస్ట్రీస్ గ్రూప్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశంలోని అతిపెద్ద , అత్యంత వైవిధ్యభరితమైన వ్యవసాయ వ్యాపారాలలో ఒకటైన గోద్రేజ్ ఆగ్రోవెట్ అనుబంధ సంస్థ అయిన క్రీమ్‌లైన్ డైరీ ప్రొడక్ట్స్ లిమిటెడ్, గోద్రేజ్ జెర్సీబ్రాండ్ పేరుతో ఉత్పత్తులను విక్రయిస్తోన్న సంస్థ , తెలంగాణ రైసింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025లో భాగంగా తెలంగాణ ప్రభుత్వం (జిఓటి)తో ఒక అవగాహన ఒప్పందం (ఎంఓయు)పై సంతకం చేసింది. ఈ కంపెనీ 40 ఎకరాలలో అత్యాధునిక పాల ప్రాసెసింగ్ సౌకర్యాన్ని ఏర్పాటు చేయడానికి 150 కోట్ల రూపాయలను పెట్టుబడి పెట్టనుంది. ఈ కొత్త పెట్టుబడితో, రాష్ట్రంలో గోద్రేజ్ ఇండస్ట్రీస్ గ్రూప్ యొక్క మొత్తం పెట్టుబడి ప్రణాళికలు ఇప్పుడు దాని వివిధ వ్యాపారాలలో 10 వేల కోట్ల రూపాయలకు పైగా ఉన్నాయి. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్, గోద్రేజ్ ఇండస్ట్రీస్ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్‌పర్సన్ పిరోజ్షాగోద్రేజ్, గోద్రేజ్ జెర్సీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ఆనంద్ రామస్వామి, గోద్రేజ్ ఇండస్ట్రీస్ గ్రూప్ కార్పొరేట్ వ్యవహారాల గ్రూప్ ప్రెసిడెంట్ రాకేష్ స్వామి సమక్షంలో ఈ అవగాహన ఒప్పందంపై సంతకాల కార్యక్రమం జరిగింది.

కోటి సంతకాల కార్యక్రమం విజయవంతం జెండా ఊపి ప్రారంభించిన ఉప్పాల రాము

విశాలాంధ్ర-పెడన : పెడన నియోజక వర్గం ప్రైవేట్ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు నిరసనగా చేపట్టిన కోటి సంతకాల కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేసుకొని నియోజకవర్గంలోని ప్రజలు స్వచ్ఛందంగా చేసిన సంతకాలను జిల్లా కేంద్రం మచిలీపట్నంనకు పంపించడానికి జెండా ఊపి ప్రారంభించిన పెడన నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ ఉప్పాల రాము మరియు జడ్పీ చైర్పర్సన్ శ్రీమతఉప్పలహారికఈసందర్భంగారాముమాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ఉద్దేశంతో అదేవిధంగా పేద కుటుంబాలలోని విద్యార్థులు వైద్య విద్యను అభ్యసించాలనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా 17 కాలేజీలను నిర్మించారు కానీ ఈ చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుండి మెడికల్ కాలేజీలను తమ అనుకూలమైన తన సామాజిక వర్గ నాయకులకు కట్టబెట్టే విధంగా ప్రైవేటీకరణకు అనుకూలంగా నిర్ణయం తీసుకున్నారు.ఇటువంటి అప్రజా స్వామికమైన ప్రజల నిర్ణయానికి వ్యతిరేకంగా తీసుకుని నిర్ణయం వెనక్కి తీసుకోవాలని జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కోటి సంతకాల కార్యక్రమాన్ని నిర్వహించడంజరిగింది.ఎప్పటికైనా ఈ కూటమి ప్రభుత్వం స్పందించి ప్రైవేటీకరణ కార్యక్రమాన్ని విరమించుకోవాలని పేద విద్యార్థులకు న్యాయం జరిగేలా చేయాలని గౌరవ గవర్నర్ ని కోరుతూ ఈ సంతకాల కార్యక్రమం చేపట్టడం జరిగింది అని తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో పెడన నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని జండా ఊపి కోటి సంతకాల వాహనానికి ఎదురు వెళ్లడం జరిగింది...

విద్యార్థులకు స్టడీ మెటీరియల్

విశాలాంధ్ర, విస్సన్నపేట : స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు బుధవారం తిరువూరు ఏఎంసీ వైస్ చైర్మన్ కె.వి.నాగేశ్వరరావు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. త్వరలో జరుగనున్న పరీక్షల్లో విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెంపు, సరైన మార్గనిర్దేశకత్వం లక్ష్యంగా యూటీఎఫ్

ఉపాధ్యాయసంఘం రూపొందించిన ఈ పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయనతోపాటు హెచ్ఎం ఆర్.శోభారాణి, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే తాతయ్య

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : పట్టణంలో జివిజె బాయ్స్ హై స్కూల్ నందు గత మూడు రోజులుగా బాల చైతన్య స్ఫూర్తి వ్యవస్థాపకులు, స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటల పోటీలు బుధవారంతో ముగిశాయి. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురామ్, శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్, మాజీ మునిసిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు,తెలుగు యువత నాయకులు శ్రీరాం చిన్నబాబు,మునిసిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఉపాధ్యాయులు సంస్థ నిర్వాహకులు పాల్గొన్నారు.

గ్రామీణ యువతలో నైపుణ్యాన్ని వెలికి తీయాలి

విశాలాంధ్ర, ఉయ్యూరు: గ్రామీణ పాఠశాల విద్యార్థులకు నిర్వహించే వివిధ పోటీల ద్వారా వారిలో దాగున్న నైపుణ్యాన్ని ప్రావీణ్యతను వెలికి తీయవచ్చని పెనమలూరు శాసనసభ్యులు బోడె ప్రసాద్ అన్నారు. స్థానిక అడుసుమిల్లి గోపాల కృష?య్య మరియు చెరకు రైతుల సిద్ధార్థ కళాశాల 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భేగా గోల్డెన్ జూబ్లీ వేడుకలను ఘనంగా ప్రారంభమైనాయి. ఈ గోల్డెన్ జూబ్లీ వేడుకల్లో భాగంగా కృషా? జిల్లాలోని ఉన్నత పాఠశాల పిల్లల కోసం ఆటలు మరియు సాంస్కృతిక పోటీలను నిర్వహిస్తున్నారు. బుధవారం ఈ కార్యక్రమంలో బోడే ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఉన్నటువంటి ఈ కళాశాలను ప్రతి ఒక్కళ్ళు వినియోగించుకుంటూ ఉన్నతమైన స్థానాలకు చేరుకోవాలని ఆయన తెలియజేసినారు. యువ ప్రతిభను వెలికితీయడం, విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడం, పోటీ స్ఫూర్తిని అభివృద్ధి చేయడం ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. పోటీల విజేతలకు బహుమతులు, మెడల్స్ మరియు సర్టిఫికేట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థులు ఎందరో అత్యున్నత స్థాయికి చేరుకున్నారు అని తెలియజేశారు.ఈ కార్యక్రమమునకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం శివనాథ్ అధ్యక్షత వహించినారు ప్రత్యేక అధికారి కె. సత్యనారాయణ , జూనియర్ కళాశాల డైరెక్టర్ జి.జె.పి.వినయ్ కుమార్ ,జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జె. బుచ్చి రెడ్డి గారు ప్రసంగించినారు. ఉయ్యూరు ప్రముఖులు, పూర్వ విద్యార్థులు, కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

జైపూర్ లోకి ప్రవేశించిన బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్ జైపూర్ లో వేగం పుంజుకుని.. మోటార్ క్రీడ, ఫ్యాషన్ల ఉన్నతమైన స్థాయి కూడలిగా మారింది. పరిమితిని అధిగమించి, జైపూర్ ఎడిషన్ మోటార్ క్రీడలచే ప్రేరేపించబడిన డిజైన్, అందమైన పెరార్మెన్స్ వేర్, ఉత్సాహవంతమైన ఫ్యాషన్ ప్రదర్శనను అన్వేషించింది. ఇవి 'ఫ్యాషన్ తదుపరి ధోరణి'గా గుర్తించబడ్డాయి. వేగం, ఖచ్చితత్వంతో ముందుకు దూసుకుపోయాయి. ఫ్యాషన్ డిజైన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సహకారంతో, స్టైల్, పవర్ల అత్యంత వేగవంతమైన సర్క్యూట్ లోకి షోకేస్ రన్ వేని పునః ఊహించింది. ప్రముఖ డిజైనర్లు నమ్రత జోషిపుర, అభిషేక్ పాట్నిలు అత్యంత ఉత్సాహవంతమైన మోటార్ కోర్ సౌందర్యాన్ని పునః వ్యాఖ్యానించారు, రేసింగ్ సంస్కృతిని స్టేట్మెంట్ ను చేసే ఫ్యాషన్ గా మార్చారు. బాలీవుడ్ స్టార్ హర్నాజ్ సంధు రన్ వేని ఫినాలే షోస్టాపర్ గా ఆధిపత్యం వహించారు. ర్యాప్ సెన్సేషన్ రఫ్తార్ షో సంచలనమైన ఉత్సాహంతో జత కలిసిన ఆకట్టుకునే పెరార్మెన్స్ తో ఆ నైట్ ను పూర్తి చేసారు. వేదికను లీనమయ్యే మోటార్ స్పోర్ట్ రంగంగా మార్చిన త్రీ-ల్యాప్ రన్ వే అనుభవంతో షో ప్రారంభమైంది.

ఈసీ215 అరంగేట్రంతో కొత్త బెంచ్‌మార్క్‌ను నెలకొల్పిన వోల్వో కన్‌స్ట్రక్షన్ ఎక్విప్‌మెంట్ ఇండియా

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): దక్షిణాసియాలో అతి పెద్ద నిర్మాణ పరికరాల కార్యక్రమం ఎక్స్‌కాన్ 2025లో వోల్వో కన్‌స్ట్రక్షన్ ఎక్విప్‌మెంట్ ఇండియా, దేశ మౌలిక సదుపాయాల పరిణామంలో మార్గదర్శకుడిగా తన స్థానాన్ని బలోపేతం చేసుకుంది. ప్రతి మలుపులో భరోసా అనే థీమ్‌కు అనుగుణంగా రూపొందించిన ప్రదర్శనలో భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న, భారతదేశ కేంద్రీకృత ఇంజనీరింగ్, స్థిరత్వం ఆధారిత పరిష్కారాలను హైలైట్ చేసింది. వోల్వో కన్‌స్ట్రక్షన్ ఎక్విప్‌మెంట్ దేశ తదుపరి నిర్మాణ, మైనింగ్, మెటీరియల్-హ్యాండ్లింగ్ వృద్ధికి శక్తినిచ్చేలా రూపొందించిన ఉత్పత్తులు, సేవల సూట్‌ను ఆవిష్కరించింది. భారతదేశాన్ని హృదయ స్థానంలో ఉంచుకుని నిర్వహించిన ప్రదర్శనలో వైవిధ్యమైన, డిమాండ్ ఉన్న పని వాతావరణాల కోసం రూపొందించబడిన సరికొత్త ఈసీ215, మేడ్-ఇన్-భారత్ ఎక్స్‌కవేటర్ పనితీరును ప్రదర్శించారు. ఇది అత్యుత్తమ పనితీరు, ఇంధన సామర్థ్యం, విలువ, సమయ వ్యవధిని అందిస్తుంది.

సిఇఎస్ 2026లో డిఎక్స్ విజన్ ను ప్రకటిస్తోన్న శాంసంగ్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): వచ్చే నెల 5న ది ఫస్ట్ లుక్ ఈవెంట్లో తన డిఎక్స్ (డివైస్ ఎక్స్పీరియెన్స్) విభాగానికి సంబంధించిన 2026 విజన్ ను శాంసంగ్ వెల్లడించనుంది. లాస్వెగాస్ లోని విన్ లాటూర్ బాల్ రూంలో జరిగే ఈ కార్యక్రమంలో డిఎక్స్ విభాగం సీఈఓ అండ్ హెడ్ టిఎం రో ముఖ్య ప్రసంగకర్తగా ఉంటారు. ఈ ఈవెంట్ సామ్సంగ్ న్యూస్ రూమ్, సామ్సంగ్ యూట్యూబ్ చానల్, సామ్సంగ్ టీవీ ప్లస్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. జనవరి 7 వరకు విన్ లాస్ వెగాస్లో సామ్సంగ్ ప్రత్యేక ప్రదర్శనలో మరిన్ని ఈవెంట్స్, ప్రదర్శనలు జరుగుతాయి.

అక్రమ పొగాకు వాణిజ్యానికి వ్యతిరేకంగా తన నిబద్ధతను బలోపేతం చేసిన ఫిలిప్ మోరిస్ ఇండియా

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): అక్రమ పొగాకు వ్యాపారం భారతదేశ ఆర్థికవ్యవస్థకు, ప్రజారోగ్యానికి పెరుగుతున్న ముప్పుగా మారింది. దీనికి అడ్డుకట్ట వేసేందుకు ఫిలిప్ మోరిస్ ఇండియాట్రేడింగ్ ప్రైవేట్ లిమిటెడ్ నిఘా ఆధారిత చర్య, వ్యూహాత్మక విధాన ఎంగేజ్‌మెంట్‌ను తీసుకురావడం ద్వారా ఈ సవాలును పరిష్కరించేందుకు తన ప్రయత్నాలను ముమ్మరం చేసింది. పారదర్శకత, అమలు, ప్రపంచంలోని ఉత్తమ పద్ధతులపై పరిశ్రమ-ప్రభుత్వ మధ్య చర్చలకు ఉత్ప్రేరకంగా, నిషిద్ధ సిగరెట్ల హాట్‌స్పాట్‌లను గుర్తించేందుకు, అక్రమ సిగరెట్ల విస్తృతిని అంచనా వేసేందుకు సంస్థ మార్కెట్ ఇంటెలిజెన్స్‌ను ఉపయోగించుకుంటోంది. ఈ ప్రయత్నాలు సప్లయ్ చైన్ సమగ్రతను కాపాడటం, అక్రమ సిగరెట్ల ప్రవాహాన్ని అరికట్టడంలో జాతీయ ప్రాధాన్యతలకు మద్దతు ఇవ్వడంలో ఫిలిప్ మోరిస్ ఇండియా నిబద్ధతను నొక్కి చెబుతున్నాయి.

ఉర్దూ అకాడమీ వారోత్సవాలు: మంత్రి ఫరూక్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): దేశ చరిత్రలోనే ఉర్దూ బాషాభివృద్ధి కోసం పాటుపడిన ఏకైక నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అని మైనారిటీ శాఖ మంత్రి ఫరూక్ అన్నారు. బుధవారం విజయవాడ వన్‌టౌన్‌లోని షాజహూర్ ముసాఫిర్‌ఖానాలో ఉర్దూ అకాడమీ ఉద్యోగుల సమీక్షా సమావేశం ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫరూక్ షుబ్లీ అధ్యక్షతన నిర్వహించారు.ఈసందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ఉర్దూ అకాడమీ ఉద్యోగుల్లో పని చేసిన వారికి గుర్తింపు ఉంటుంద న్నారు. చేయని వారిపై శాఖాపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫరూక్ షుబ్లీ మాట్లాడుతూ ఉర్దూ అకాడమీ ఉద్యోగులంతా తమ కుటుంబ సభ్యులన్నారు. శక్తి వంచన లేకుండా పని చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా బ్రోచర్ విడుదల చేసిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా ఉర్దూ వారోత్సవాలు నిర్వహిస్తామన్నారు. అలాగే అధిక ప్రాధాన్యత రాయలసీమ ప్రాంతానికి ఇస్తామన్నారు. 159 మంద ఉద్యోగుల్లో 14 మంది గైర్హాజరైన వారికి తక్షణమే మెమో జారీ చేయాలని అకాడమీ సెక్రటరీకి ఆదేశాలు ఇచ్చారు. స్కిల్ డెవలప్మెంట్, టెక్నాలజీ ద్వారా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపరిచే విధంగా పని చేస్తామన్నారు. వారోత్సవాలు సురూర్ ఏ ఉర్దూ మహోత్సవ్ పేరుతో ఈనెల 16వతేదీన నుంచి 20వతేదీ వరకు నిర్వస్తామన్నారు.

కోటక్ సెక్యూరిటీస్ ఔట్‌లుక్ 2026 ఆవిష్కరణ

విశాలాంధ్ర-విజయవాడ: కోటక్ సెక్యూరిటీస్ లిమిటెడ్ బుధవారం తన మార్కెట్ అవుట్‌లుక్ 2026ను ఆవిష్కరించింది. ఇది ప్రపంచ అనిశ్చితి ఉన్నప్పటికీ భారతీయ ఈక్విటీలు, కమాడిటీస్ పట్ల ఆశావాదాన్ని సూచిస్తుంది. ఈ నివేదిక స్థూల ధోరణులు, రంగ అవకాశాలు, ఇన్వెస్టర్లు రాబోయే సంవత్సరంలో అనుసరించాల్సిన కమాడిటీస్ అంచనాలను ప్రముఖంగా చాటిచెబుతుంది. కోటక్ సెక్యూరిటీస్ ఎండీ, సీఈఓ శ్రీపాల్ షా మాట్లాడుతూ ప్రపంచ సంక్షోభాల మధ్య భారతదేశం వృద్ధికి ఒక దీపస్తంభంగా ఉంది. ఈక్విటీల పట్ల మా దృక్పథం ఉత్తేజభరితంగా ఉంది, బలమైన ఆదాయ అంచనాలు, విధాన మద్దతు ద్వారా ఇది నడపబడుతుందన్నారు. 2026లో బంగారం సురక్షితమైన ఆస్తిగా తన ప్రకాశాన్ని నిలబెట్టుకుంటుందని భావించబడుతోంది. యువ ఇన్వెస్టర్ల నుండి పెరుగుతున్న భాగస్వామ్యంతో, మార్కెట్ లోతైన నిమగ్నత, సంపద సృష్టికి సిద్ధంగా ఉంది" అని అన్నారు. "తాజా సెబీ సర్వే ఫలితాల ప్రకారం, కనీసం ఒక సెక్యూరిటీ మార్కెట్ ప్రోడక్ట్ గురించి 63శాతం మందికి తెలిసినప్పటికీ, 9.5శాతం కుటుంబాలు మాత్రమే చురుకుగా పెట్టుబడి పెడుతున్నాయని తెలిపారు.

రైల్వే భద్రతలో స్మార్ట్ వీడియో స్టోరేజ్ విప్లవం

విశాలాంధ్ర-విజయవాడ: భారతీయ రైల్వే 2025లో 7 బిలియన్లకు పైగా ప్రయాణికులను రవాణా చేస్తూ, ప్రపంచంలోనే అత్యంత రద్దీ నెట్‌వర్క్‌లలో ఒకటిగా కొనసాగుతోంది. ఇలాంటి భారీ స్థాయిలో భద్రతను నిర్ధారించడానికి ఏఐ ఆధారిత స్మార్ట్ వీడియో టెక్నాలజీని వేగంగా వినియోగిస్తోంది. 11,000 కోచ్‌లలో ఇప్పటికే సీసీ కెమెరాలులు అమర్చగా, భవిష్యత్‌లో 74,000 కోచ్‌లు మరియు 15,000 లోకోమోటివ్‌ల వరకు విస్తరించనున్నాయి. భారీ డేటా ఉత్పత్తి, అధిక రిజల్యూషన్ కెమెరాలు, నిరంతర వినియోగం వంటి అవసరాలు పెరుగుతున్న నేపథ్యంలో, నిఘా-ఆప్టిమైజ్ చేసిన స్టోరేజ్ సొల్యూషన్‌లు రైల్వే భద్రతకు కీలకమవుతున్నాయి.

నగల సమాహారాన్ని ఆవిష్కరించిన ది డైమండ్ స్టోర్ బై చందుభాయ్

విశాలాంధ్ర-విజయవాడ: హైదరాబాద్‌కు చెందిన 'ది డైమండ్ స్టోర్ బై చందుభాయ్'సంస్థ ప్రాచీన భారత రాజరిక సంప్రదాయాల నుంచి ప్రేరణ పొందిన అద్భుతమైన వారసత్వ వధువుల నగల సమాహారాన్ని ఆవిష్కరించింది. చారిత్రక 'ఏడు వారాల నగల' సంప్రదాయానికి ఆధునిక రూపు ఇచ్చిన ఈ ఏడు వారాల వజ్రాల నవరత్నాల నగలను 22 వేలకుపైగా సహజ వజ్రాలు, శుద్ధమైన నవరత్నాలతో రూపొందించారు. గోవాలో జరిగిన ఒక ప్రముఖ హైదరాబాదీ వధువు వివాహ వేడుకల్లో ఈ ఆభరణాన్ని అలంకరించుకోగా, అది వివాహ ఉత్సవాలకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఆభరణాల రూపకల్పన వర్గాల్లో ఇది విస్తృత ప్రశంసలు అందుకుంది. ఈ ఏడువారాల నగల రూపకర్త,'ది డైమండ్ స్టోర్ యజమాని కొట్టి శ్రీకాంత్ 2020లో ఒకే ఉంగరంలో అత్యధిక వజ్రాలను అమర్చిన ఘనతతో గిన్నిస్ వరల్డ్ రికార్డును సాధించారు. ఒకే ఉంగరంలో 7,801 సహజ వజ్రాలను అమర్చిన తొలి దక్షిణ భారతీయుడిగా ఆయన గుర్తింపు పొందారు.

అంగన్వాడీ వర్కర్లకు 5జీ స్మార్ట్ ఫోన్లు

రూ 75 కోట్లతో. 58,204 మందికి అందజేత..

గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు మరింత వేగంగా సేవలు

మంత్రి గుమ్మిడి సంధ్యారాణి

విశాలాంధ్ర -విజయవాడ: గర్భి ణులు, బాలింతలు, చిన్నారులకు మరింత వేగంగా సేవల్ని అందించేం దుకు ప్రభుత్వం అంగన్వాడీ వర్కర్లకు 5 జి మొబైల్ ఫోన్లను అందిస్తున్నామని మహిళాభివృద్ధి శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. స్థానిక ఎన్టీఆర్ కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో బుధవారం అంగన్వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న 58,204 మంది అంగన్వాడీ కార్యకర్తలు, సూపర్వైజర్లు, బ్లాక్ కోఆర్డినేటర్లకు స్మార్ట్ ఫోన్లను అందించే కార్యక్రమాన్ని మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ వర్కర్లకు రూ. 75 కోట్ల వ్యయంతో మొబైల్ ఫోన్లను పంపిణీ చేసామన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన 4 జి ఫోన్ లు సరిగ్గా పనిచేయలేదని, అందుకే కూటమి ప్రభుత్వం 5 జి నెట్ వర్క్ తో ఫోన్ లు అందించామన్నారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా 55,204 అంగన్వాడీ కేంద్రాల్లో దాదాపు లక్షా 25 వేల మంది సేవలు అందిస్తున్నారన్నారు. అంగన్వాడీ ఆయాల జీతాల పెంపుపై కూడా దృష్టి సారించామని మంత్రి తెలియజేశారు. అనంతరం బాల్య వివాహ రహిత ఏపీ పోస్టర్ ను ఆవిష్కరించారు.. కార్యక్రమంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమం కార్యదర్శి ఏ. సూర్య కుమారి, సంచాలకులు ఎం. వేణుగోపాల్ రెడ్డి, జాయింట్ డైరెక్టర్ కే. ప్రవీణా, జిల్లా ఇన్ ఛార్జీ కలెక్టర్ ఎస్. ఇలక్కియా, ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ షేక్ రుక్సానా సుల్తానా భేగం, అంగన్వాడీ కార్యకర్తలు, సూపర్ వైజర్లు, బ్లాక్ ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌కు జాతీయస్థాయి గుర్తింపు

విశాలాంధ్ర, మైలవరం : ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం చంద్రాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తోలుకోడు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కు జాతీయస్థాయి నుండి నేషనల్ క్వాలిటీ అష్యూరెన్స్ స్టాండర్డ్స్ టీం నవంబర్ ఒకటవ తారీఖున తొలుకోడు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లోని 7 మాండటరీ సర్వీస్ ప్యాకేజ్ ను అస్సెస్ చేశారు. నేషనల్ క్వాలిటీ స్టాండర్డ్స్ కి తగిన విధంగా తోలుకోడు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ను మైంటైన్ చేస్తున్నారని సెంట్రల్ టీం అస్సేసర్స్ ధృవీకరించారు. పరామేన్స్ అండ్ మెయింటెనెన్స్ పరంగా 100 శాతానికి 91.68% తోలుకోడు ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ అక్కడి ఆరోగ్య సిబ్బంది తమ విధులను శ్రద్ధతో అంతఃకరణ శుద్ధితో నిర్వహిస్తున్నారని సెంట్రల్ టీం ధ్రువీకరించారు. ఈ సందర్భేగా తోలుకోడు ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ లోని ఆరోగ్య సిబ్బంది కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కంది షీలోని ఏఎన్ఎం విజయ ఆశా కార్యకర్తలు నాగమణి కుమారి తమ జిల్లా (ఎన్టీఆర్) డిస్ట్రిక్ట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డా.సుహాసిని మరియు డీపీఎంపి డా.నవీన్ ల మార్గదర్శకాల ప్రకారం చంద్రాల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు అయిన డాక్టర్ ప్రియాంక ,డాక్టర్ అరుణ ,డాక్టర్ సునీల్ కుమార్ ,డాక్టర్ యోచన, మరియు క్వాలిటీ మేనేజర్ సంకీర్తన ల ప్రోత్సాహంతో మా యొక్క విధులను అంకితభావంతోనే మెయింటైన్ మరియు పరార్మే చేస్తున్నామని తమ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుహాసిని కి చంద్రాల పిహెచ్సి వైద్యాధికారులకు క్వాలిటీ మేనేజర్ సంకీర్తన కు తమ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకున్నారు ..

అసైన్డ్ భూములపై అర్హులకు హక్కు కల్పించాలి

విశాలాంధ్ర, మైలవరం : ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసిన అసైన్డ్ భూములపై అర్హులైన పేదలకే హక్కు కల్పించాలని యన్టీఆర్ జిల్లా మైలవరం లోబుధవారం భూ లబ్దిదారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మైలవరం మండలంలో మైలవరం లో దళితుల అసైన్డ్ భూములు సర్వే నెంబరు 321,310 నుండి 315 వరకు ఉన్న భూములను బలవంతంగా ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని. మైలవరం మండల పరిధిలో చంద్రగూడెం, పొందుగల , వివిధ గ్రామాల్లో గతం లో ఫీల్డ్ లేబర్ కోపరేటివ్ సొసైటీ గా ఏర్పడి భూములు సాగు చేస్తున్న వారికి శాశ్వత హక్కు పత్రాలు ఇవ్వాలి కొత్తగూడెం ,పోరాటనగర్,చంద్రాల,పేదలు సాగు చేస్తున్న రెవెన్యూ ఫారెస్ట్ భూములకు పట్టాలు హక్కు పత్రాలు ఇవ్వాలని రెడ్డిగూడెం మండలంలో రంగాపురం ,రెడ్డిగూడెం,అన్నేరావు పేట ,గ్రామాల పరిధిలో ఉన్న ప్రభుత్వ రెవెన్యూ భూములు సాగుదారులకు హక్కు పత్రాలు కల్పించాలని, జి కొండూరు మండలం లో చిన్న నందిగామ దళితులు సాగు చేస్తున్న భూములకు రక్షణ కల్పించి పాస్ పుస్తకాలు ఇవ్వాలని కోడూరులో పేదలకు గతంలో కేటాయించి పట్టాలు ఇవ్వకుండా ఉన్న భూములకు తిరిగి పట్టాలు ఇవ్వాలని విజయవాడ రూరల్ మండలంలో కొత్తూరు తాడేపల్లి ఇతర గ్రామాలలో వి ఎస్ ఎస్ సాగుదారులకు అంతర్గత సాగు అనుమతి ఇవ్వాలని ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు రావుల.సుబ్బారావు,వజ్రాల.వెంకట రెడ్డి, సిఐటియు మండల కార్యదర్శి చాట్ల.సుదాకర్, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు లంకా.వెంకటేశ్వరావు, భూపోరాట కమిటీ సభ్యులు కోట సురేష్, అబ్రాహాము,తొంమ్మండ్రు.ఏసు, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

మరింత చేరువగా బీఎస్ఎన్ఎల్ సేవలు

విశాలాంధ్ర, మైలవరం : వినియోగదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వారికి మరింత చేరువగా బిఎస్ఎన్ఎల్ సేవలను విస్తరింపజేస్తున్నట్లు బిఎస్ఎన్ఎల్ టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులు మైకు బాబురావు వెల్లడించారు. ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గ పర్యటనలో భాగంగా బుధవారం రెడ్డిగూడెం మండలం నాగులూరు లోని బిఎస్ఎన్ఎల్ టవర్ ను పరిశీలించారు. ఈ సందర్భేగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు బిఎస్ఎన్ఎల్ ద్వారా ఇప్పటికే పొందుతున్న సేవలు, ఇంకా అవసరమైన సేవలు, ఎదుర్కొంటున్న సమస్యలపై వినియోగదారులను అడిగి తెలుసుకుంటున్నట్లు వెల్లడించారు. వారి సమస్యలను పరిష్కరిస్తూ, డిమాండ్లకు అనుగుణంగా సేవలను మరింత విస్తరింపజేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గంలోని అన్ని సెల్ టవర్లను పరిశీలించి ఆయా ప్రాంతాల టెలిఫోన్ వినియోగదారులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నట్లు తెలిపారు. వీటన్నిటిని వినతిపత్రం ద్వారా స్థానిక ఎమ్మెల్యే వసంత కృష?ప్రసాద్, విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని ద్వారా త్వరలో జరగబోయే టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకుపోయి పరిష్కారానికి కృషి చేయనున్నట్లు తెలిపారు.

ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తల సబ్సిడీలు విడుదల చేయాలి

విశాలాంధ్ర-మంగళగిరి : ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు పెండింగ్‌లో ఉన్న 100 శాతం సబ్సిడీలను తక్షణం విడుదల చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమా ండ్ చేశారు. మంగళగిరి ఏపీఐఐసీ వద్ద ఏపీ జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరవధిక ధర్నాను ఆయన సందర్శించారు. గత ఐదేళ్లుగా సబ్సిడీలు నిలిచిపోవడంతో పారిశ్రామిక వేత్తలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మహిళలు చిన్నపిల్లలతో ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ధర్నా శిబిరంలో కనీస వసతులు కూడా నిరాకరించడం మానవహక్కుల ఉల్లంఘన అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు కేవలం రూ.600 కోట్లు ఇవ్వడానికి ప్రభుత్వం నిధుల్లేవని చెప్పడం, పెద్ద కంపెనీలకు వందల కోట్లు చెల్లించడం అన్యాయమన్నారు. రాయితీలు విడుదలయ్యే వరకు పోరాటం కొనసాగుతుందని జేఏసీ, కేవీపీఎస్ నాయకులు తెలిపారు. ధర్నాలో పాల్గొన్న మహిళా పారిశ్రామికవేత్తలు ప్లేట్లతో భిక్షాటన చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆండ్రా మాల్యాద్రి, ఏపీ జేఏసీ నాయకులు రమేష్, శ్రీనివాసరావు, రామ్మోహన్ నాయుడు, మహిళ పారిశ్రామిక వేత్తలు కె.సత్య నారాయణమ్మ, వి.శ్వేత పాల్గొన్నారు. కాగా బీఎస్పీ రాష్ట్ర నాయకులు కూరపాటి సుబ్బారావు ధర్నా శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలియజేశారు.

ఇల్లు దగ్ధమై సమస్థం కోల్పోయిన కుటుంబాన్ని ఆదుకోవాలి

- సీపీఐ తాడేపల్లి ప్రాంత సహాయ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య

విశాలాంధ్ర-తాడేపల్లి : మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని తాడేపల్లి కొత్తూరులోని వారి కంపెనీలో మంగళవారం షార్ట్ సర్క్యూటై కత్తి మైనర్ బాబు పూరిల్లు పూర్తిగా దగ్ధమైంది. తక్షణమే వారి కుటుంబాన్ని ఆదుకోవాలని సీపీఐ తాడేపల్లి ప్రాంత సహాయ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య కోరారు. బుధవారం సీపీఐ నేతలతో కలిసి కరెంటు షార్ట్ సర్క్యూట్తో పూర్తిగా కాలిపోయిన ఇంటిని పరిశీలించారు. వారి కుటుంబానికి భరోసా కల్పించారు. తక్షణమే అధికారులు స్పందించి కత్తి మైనర్ బాబు కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు మునగాల రామారావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటీకరణ వద్దు

విశాలాంధ్ర-తాడికొండ : ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయవద్దని వైసీపీ తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త వనమా వజ్రబాబు అన్నారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ బుధవారం నియోజకవర్గ కేంద్రమైన తాడికొండలో ప్రజా ఉద్యమం కొనసాగించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పోలీస్ స్టేషన్ నుంచి చింత చెట్టు వరకు ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వజ్రబాబు మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత పాలన గాడి తప్పిందన్నారు. ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలను విస్మరించిందని ఆరోపించారు. సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా నియోజక వర్గంలో 75 వేల సంతకాలు పూర్తి చేయటం జరిగిందన్నారు. మెడికల్ కాలేజీలను ప్రైవేట్‌పరం చేయటానికి ప్రభుత్వం కంకణం కట్టుకుందని ధ్వజమెత్తారు. ప్రభుత్వ నిర్ణయంతో పేద, బడుగు, బలహీన వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. పార్టీ మండల అధ్యక్షులు వంగా పోలారెడ్డి, బాకీ వెంకటస్వామి, ఆరేపల్లి జోజి, షేక్ సాదిక్, ఖలీల్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ విష్ణు గ్రూప్‌తో ఏపీ ఎస్ఆర్ఎం వర్సిటీ ఎంఓయూ

విశాలాంధ్ర-మంగళగిరి : అంతర్జాతీయ విద్యా ప్రమాణాలతో ముందుకు సాగుతున్న ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ పరిశోధనల విస్తృతి దిశగా ముందుకు సాగుతోంది. రాష్ట్రంలో పేరున్న విద్యా సంస్థగా గుర్తింపు కలిగిన శ్రీవిష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీతో బంధాన్ని ఏర్పరచుకుని పరస్పర సహకారంతో వివిధ రంగాల్లో పరిశోధనలు జరిపేందుకు సమాయత్తమైంది. బుధవారం ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ వైస్ చైర్మన్ డాక్టర్ రవిచంద్ర రాజగోపాల్‌తో సమావేశమైన ఎస్ఆర్ఎం వర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య సతీష్ కుమార్, రిజిస్ట్రార్ ప్రేమ్ కుమార్‌లు పరస్పర సహకారంతో కూడిన పరిశోధనలే లక్ష్యంగా ఎంఓయూ పత్రాలపై సంతకాలు చేశారు. ఎస్ఆర్ఎం వర్సిటీ తరఫున రిజిస్ట్రార్ ఆర్.ప్రేమ్ కుమార్, విష్ణు గ్రూప్ తరఫున డాక్టర్ రవిచంద్ర రాజగోపాల్‌లు ఎంఓయూ పత్రాలపై సంతకాలు చేశారు. ఐదేళ్ల పాటు కొనసాగే ఈ ఒప్పందంలో సైంటిఫిక్ రీసెర్చ్, రీసెర్చ్ ఫండింగ్, అకడమిక్ యాక్టివిటీస్, వర్క్ షాప్స్ నిర్వహణ, జాయింట్ మెంటారింగ్ వంటి కీలక అంశాల్లో రెండు విద్యా సంస్థల మధ్య పరస్పర సహకారం ఉంటుంది. ఈ సందర్భంగా ఎస్ఆర్ఎం వర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య సతీష్ కుమార్, రీసెర్చ్ డీన్ డాక్టర్ రంజిత్ థాపాలు యూనివర్సిటీ పరిశోధనల్లో పురోగతి, పేటెంట్స్, రీసెర్చ్ ఫండ్స్, పబ్లికేషన్స్ గురించి వివరించారు. యూనివర్సిటీలో ఉన్న సదుపాయాలు, పరిశోదనలకు దోహదపడే అంశాలను వివరించారు. అదేవిధంగా శ్రీ విష్ణు గ్రూప్ వైస్ చైర్మన్ రవిచంద్ర రాజగోపాల్ తమ విద్యా సంస్థ ప్రగతిని వివరించి విష్ణు గ్రూప్ కింద పనిచేస్తున్న పరిశ్రమలు, ఫుడ్, ప్రింటింగ్ వ్యాపారాలను వివరించారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరం, నర్సాపురం పరిసరాల్లోని ప్రభుత్వ స్కూళ్లలో నిర్వహించే విద్యార్థుల అవగాహన, సామాజిక సేవా కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ఎస్ఆర్ఎం వైస్ ఛాన్సలర్ డాక్టర్ సతీష్ కుమార్ ఎస్వీఈఎస్ వైస్ చైర్మన్ రవిచంద్రను సత్కరించి జ్ఞాపికను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఎం వర్సిటీ డీన్లు డాక్టర్ టామ్, డాక్టర్ రమణారావు, డాక్టర్ విష్ణు ఫర్, డాక్టర్ వినాయక్‌లతో పాటు ప్రొఫెసర్లు డాక్టర్ మహేశ్, డాక్టర్ హరీష్‌లు పాల్గొన్నారు. అదేవిధంగా శ్రీ విష్ణు గ్రూప్ నుంచి డాక్టర్ రవీంద్రబాబు, రాజు యడ్ల, శ్రీనివాసరావు, ఐఆరికి రాజు, పాల్గొన్నారు.

చేతిరాత పరీక్షను నెగ్గిన సాయి వికాస్ విద్యార్థులు

విశాలాంధ్ర-చిలకలూరిపేట: నవంబరు నాలుగో తేదీన నేషనల్ హ్యాండ్ రైటింగ్ అకాడమీ వారు నిర్వహించిన జాతీయస్థాయి హ్యాండ్ రైటింగ్ కు సంబంధించిన రైటివిటీ పరీక్షలో సాయి వికాస్ స్కూల్ నుంచి ఆరుగురు విద్యార్థులు అవార్డు లను సాధించారు. రెండు తెలుగు రాష్ట్రాల నుండి సుమారు 50 వేల విద్యార్థులు పాల్గొనగా, అందులో పట్టణంలోని సాయి వికాస్ స్కూల్ నుండి 139 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో ప్రతిభ చూపిన విద్యార్థులు బి విశ్వతేజ, ఎ సత్యమాధురి, ఎస్ కె మన్హ, కోమర్ సదర్ష్, కౌసర్, దక్షిత మహిలను అభినందించారు. వీరిని గోల్డ్ మెడల్స్, షీల్డ్స్, సర్టిఫికెట్లతో స్కూల్, డైరెక్టర్ ఎన్. వీరస్వామి, ప్రిన్సిపాల్ ఈ. శ్రీకాంత్, ఏవో. సుభాని ఉపాధ్యాయులు సత్కరించారు.

కేకే ని కలిసిన పమిడిపాటి శీను

విశాలాంధ్ర- పెదకూరపాడు: జనసేన పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలిస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన కళ్యాణం శివ శ్రీనివాసరావు కే,కే ని జనసేన పార్టీ జిల్లా నాయకులు దేగల లక్ష్మణ్,పమిడిపాటి శ్రీను, మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కట్టిపోగు వీరబ్రహ్మం,పమిడిపాటి రవి,కటారి రాజు,కటారి రత్నబాబు,కటారి పవన్ కళ్యాణ్,తోట వీరయ్య,పేరేచర్ల రాజ,తదితర జనసైనికులలు పాల్గొన్నారు.

రాజధాని నిర్మాణ గడువు తప్పితే రైతులకు రూ.5 లక్షలు పరిహారం ఇవ్వాలి

- వడ్డమాను రైతుల డిమాండ్

విశాలాంధ్ర-తుళ్లూరు : రాజధానిని మూడు నుంచి నాలుగేళ్లలో నిర్మిస్తామని ప్రభుత్వం చెబుతున్న నేపథ్యంలో నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయలేకపోతే భూసమీకరణకు భూములు ఇచ్చే ప్రతి రైతుకు రూ.5 లక్షలు పరిహారంగా చెల్లించాలంటూ వడ్డమాను ప్రాంత రైతులు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణను కోరారు. దీనికి సంబంధించి ప్రభుత్వం ముందుగా అగ్రిమెంట్ రూపంలో హామీ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. మండలంలోని వడ్డమాను, పెదపరిమి, హరిశ్చంద్రపురం గ్రామాల్లో భూములను భూసమీకరణ ద్వారా స్వాధీనం చేసుకునేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో బుధవారం మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ వడ్డమానులో రైతులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రైతు ఆళ్ల పూర్ణ చంద్రమౌళి మాట్లాడుతూ గడువులోగా రాజధాని నిర్మించలేకపోతే లేదా ప్రభుత్వం మారిన పరిస్థితిలో రైతుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుంది. అందుకే ముందస్తు భరోసా రూపంలో పరిహారం అవసరం అని చెప్పారు. ఆయన అభిప్రాయానికి ఇతర రైతులు కూడా మద్దతు తెలిపారు. 11 ఏళ్ల క్రితం ల్యాండ్ పూలింగ్ సమయంలో ఇచ్చిన రిటర్నబుల్ ప్లాట్ల కంటే ఎక్కువ గజాలు, పెంచిన కౌలు ఇవ్వాలని కొందరు రైతులు కోరారు. బ్యాంకు అప్పులు అధికమై వాటిని తీర్చలేక ఇబ్బందిపడుతున్నామని, చెరువు భూముల్లో ఉన్న అసైన్డ్ పట్టాలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. భూమిలేని పేదలకు సామాజిక పింఛన్‌ను రూ.5 వేల నుంచి రూ.10 వేలుగా పెంచాలని దార్ల శ్రీనివాసరావు సూచించారు. భూములు ఇచ్చేందుకు అంగీకరిస్తే రిటర్నబుల్ ప్లాట్ల కేటాయింపును వెంటనే జరిపించాలని, ప్లాట్ల లొకేషన్‌పై ముందుగానే సమాచారం ఇవ్వాలని రైతులు అన్నారు. అమరావతి రాజధాని మారదని చట్టపర మైన హామీ ఇవ్వాలని, సమస్యలన్నీ పరిష్కారం అయ్యేవరకు గ్రామంలో సీఆర్‌డీఏ కార్యాల యం కొనసాగించాలని కోరారు. గ్రామంలో మౌలిక వసతులు లేకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ రైతులు భూములు ఇవ్వడానికి ముందుకు వస్తుండటం సంతోషకరమని తెలిపారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి కోసం కన్సల్టెన్సీలను వెంటనే పంపించి డీపీఆర్ సిద్ధం చేయిస్తామని, రాజధాని పరిధిలోని 29 గ్రామాలతో పాటు వడ్డమా నులో కూడా వసతుల కల్పన చేపడతామని చెప్పారు. రైతుల సూచ నలు, ఆందోళనలు ముఖ్య మంత్రి దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. రైతులు మైనేని సత్యనారాయణ(3.5 ఎకరాలు), పిన్నక తరుణ్ సాయి(2 ఎకరాలు), ఎన్.శివపార్వతి (4 ఎకరాలు) తమ భూముల పత్రాలను మంత్రికి అందజేశారు. కార్యక్రమంలో సీఆర్‌డీఏ అదనపు కమిషనర్ ఎ.భార్గవ్ తేజ, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు దనేకుల సుబ్బారావు, నాయకులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

కార్మికుల ఉపాధి రక్షణకు చర్యలు చేపట్టాలి

- సీసీఐ జీఎంకు వినతిపత్రం అందజేసిన గుంటూరు నగర బిస్మిల్లా గన్నీ వర్కర్స్ యూనియన్ నాయకులు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : కార్మికుల ఉపాధి రక్షణకు చర్యలు చేపట్టాలని గుంటూరు నగర బిస్మిల్లా గన్నీ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ప్రతినిధులు సీసీఐ జనరల్ మేనేజర్ రాజేంద్ర షాను కోరారు. ఈ మేరకు బుధవారం జూట్ బోరాల నిలిపివేతకు వ్యతిరేకంగా యూనియన్ నాయకులు రాజేంద్ర షాను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్తి కొనుగోలు కేంద్రాల్లో జూట్ బోరాల స్వీకరణ నిలిపివేయడం వలన వేలాది కార్మికులు, చిన్న, పెద్ద వ్యాపారస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గత 35 సంవత్సరాలుగా పత్తి బీరాలు కుట్టే పనితో జీవనం సాగిస్తున్న గుంటూరు నగరంలో 200 మంది, జిల్లా వ్యాప్తంగా 2,500 మంది కార్మికులు, అలాగే 250 మంది వ్యాపారస్తులు ఈ రంగంపై ఆధారపడి ఉన్నారని, వారందరూ డిసెంబరు 8 నుండి జూట్ బీరాల స్వీకరణ నిలిపివేయడంతో వారి జీవనోపాధి పూర్తిగా దెబ్బతిన్నట్లయిందని ఆవేదన వ్యక్తంచేశారు. తక్షణమే జూట్ బోరాలను తిరిగి స్వీకరించి, కార్మికుల ఉపాధి రక్షణకు చర్యలు చేపట్టాలన్నారు. ఇది కార్మిక హక్కుల పరిరక్షణలో ఒక ముఖ్యమైన సందర్భమని, భవిష్యత్తులో ఇలాంటి చర్యలు కార్మికులను ప్రభావితం చేయకుండా ఉండేలా చూస్తామని రాజేంద్ర షా హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కోట మాల్యాద్రి, సహాయ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, నగర కార్యదర్శి ఆకిటి అరుణ్ కుమార్, యూనియన్ అధ్యక్షులు షేక్ మహమ్మద్ జైద్, ప్రధాన కార్యదర్శి మతం షేక్షావలి, కోశాధికారి షేక్ అరీఫ్, సీనియర్ నాయకులు నూతలపాటి చిన్న తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు పండ్లు పంపిణీ

విశాలాంధ్ర-తాడేపల్లి : ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా తాడేపల్లి బైపాస్ రోడ్‌లోని ఆశ్రమం రోడ్‌లో ఉన్న అఖిల భారతీయ బ్రాహ్మణ వృద్ధాశ్రమంలో బుధవారం జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా అధ్యక్షులు మున్నంగి వివేకానంద రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉండేల చంద్ర ఓబులారెడ్డి ఆధ్వర్యంలో 50 మంది వృద్ధులకు అరటి పండ్లు, ఆపిల్ పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం ప్రతి సంవత్సరం డిసెంబర్ 10న జరుపుకుంటారని అన్నారు. ప్రపంచంలో అందరికీ జాతి, చర్మ స్థాయి, మతం, భాష, లింగం ఏ విచక్షణ లేకుండా సమాన హక్కులు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల కమిటీ మంగళగిరి మండల అధ్యక్షులు పులివర్తి రాంబాబు, కొల్లి వెంకట చంద్ర శేఖర్ రెడ్డి, గోపి, సుభాని తదితరులు పాల్గొన్నారు.

నాలుగో తరగతి చిన్నారు బాలనంద సమీక్ష

విశాలాంధ్ర-తాడేపల్లి : నాలుగో తరగతి చిన్నారులు తమ కార్యక్రమాన్ని చాటింగ్‌తో ప్రారంభించారు. అనంతరం ఇంచార్జ్ మిస్టర్ సత్య శేఖర్ తల్లిదండ్రులను ఆహ్వానించి, బాలనందం యొక్క ప్రాముఖ్యతను చిన్నారులు చేయబోయే కార్యక్రమాల గురించి వివరించారు. తర్వాత చిన్నారులు ఈ సంవత్సరం సంగీత తరగతుల్లో నేర్చుకున్న పాటలను మధురంగా ఆలపించారు. వారు వెస్ట్ బెంగాల్ స్టేట్ థీమ్ తగ్గట్టుగా చక్కటి వెస్ట్ బెంగాల్ శాస్త్రీయ నృత్యాన్ని వినసొంపైన సంగీతంతో ఎంతో ఆకట్టుకునేలా ప్రదర్శించారు. బ్రిటిష్ వారి ఆలోచనలోని బెంగాల్ విభజనను ప్రజలు తమ ఐక్యతతో ఎలా రద్దు చేసుకోగలిగారో ఒక మంచి తెలుగు నాటకంతో వివరించారు. గొప్ప కవి రవీంద్రనాథ్ ఠాగూర్ జీవిత చరిత్రను ఇంగ్లీష్ నాటకం ద్వారా అందంగా ప్రదర్శించారు. అలాగే "ఢాగ్ బాజా ఘటోత్ బాజా" అనే బెంగాల్ నృత్యాన్ని వారి వేషధారణతో ఎంతో ఆకర్షణీయంగా చేశారు. నాలుగో తరగతి చదువుతున్న శ్రీహన్ ప్లే చేసిన కీబోర్డ్ అందర్నీ చాలా అలరించింది. తర్వాత ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ నన్నపనేని నాగేశ్వరరావుని, ఇంద్రాణి పరిచయం చేసి, విలువైన సందేశం చెప్పవలసిందిగా కోరారు. నాగేశ్వరరావు నేటి సమాజంలో విస్తరిస్తున్న మాదకద్రవ్యాల గురించి వివరించి, తల్లిదండ్రులు పిల్లలను ఎప్పటికప్పుడు గమనిస్తూ, వారి ఆసక్తులు, కళలను గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు.

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఉపసంహరించుకోవాలి

విశాలాంధ్ర-పెదకాకాని : మాజీ ముఖ్యమంత్రి, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల ప్రజా ఉద్యమంలో భాగంగా పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ ఆధ్వర్యంలో పెదకాకాని సెంటర్‌లో గల డాక్టర్ బీఆర్ అంబేద్కర్, రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి పొన్నూరు నియోజకవర్గంలో సేకరించిన సంతకాల అప్లికేషన్‌లతో కూడిన టాటా ఏస్ ర్యాలీని పొన్నూరు, చేబ్రోలు, పెదకాకాని మండలాల మీదుగా గుంటూరు జిల్లా పార్టీ కార్యాలయం వరకు వెళ్ళుటకు జెండా ఊపి అంబటి మురళీకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తీసుకున్న మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున్ రెడ్డి, తాడిపోయిన వేణు, ఉయ్యూరు సతీష్ రెడ్డి, ప్రకాష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

అప్పులోళ్ళకు టోకరా పెట్టి వెళ్ళిన వ్యాపారి

విశాలాంధ్ర - దాచేపల్లి : నగర పంచాయతీ పరిధిలోని నారాయణపురం ప్రాంతంలో ఓ వ్యాపారి తను ఇవ్వాల్సిన అప్పులు ఇవ్వకుండా అందరికీ టోకరా పెట్టి వెళ్ళాడు. రూ 50 లక్షలకు పైబడి అప్పులు చేసి తన షాపులో మెటీరియల్ కూడా అమ్ముకొని వెళ్ళిపోయాడు. దాచేపల్లిలో అప్పులు ఎగ్గొట్టి వెళ్ళిపోయే సంస్కృతి బాగా పెరిగిపోయింది. గతంలో కూడా దాచేపల్లిలో బంగారు నగల వ్యాపారులు, పురుగు మందుల వ్యాపారులు సైతం కోట్లాది రూపాయలు ఎగ్గొట్టి ఆచూకీ లేకుండా వెళ్ళిపోయారు. తాజాగా వారం కితం ఈ చిరు వ్యాపారి కూడా వెళ్ళిపోవడంతో అప్పులిచ్చిన వారంతా లబోదిబో మంటున్నారు. తినీ తినక దాచిపెట్టుకున్న డబ్బులు, పిల్లల చదువులు, పెళ్ళిళ్ళకు ఉపయోగపడతాయనే ఓ చిన్న ఆశతో ఇస్తే ఈ విధంగా ఎగ్గొట్టి పోతే మా అందరి పరిస్థితి ఏంటనీ, ఆత్మహత్యలే శరణ్యమని వారంతా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పల్నాడు జిల్లాలో నరసరావుపేట, పిడుగురాళ్ళ తర్వాత దాచేపల్లికి కూడా డబ్బులు ఎగ్గొట్టే పేరొచ్చింది. బాధితులంతా కలిసి పోలీసులను ఆశ్రయించే ప్రయత్నం కూడా చేస్తున్నారు.

స్క్రబ్ టైఫస్ వ్యాధిపై ప్రజలకు అవగాహన

విశాలాంధ్ర, తెనాలి : కీటక జనిత వ్యాధి అయిన స్క్రబ్ టైఫస్ వ్యాధిపట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని నందులపేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి డాక్టర్ వేముల ప్రియాంక పేర్కొన్నారు. స్థానిక పాత ప్రభుత్వ వైద్యశాలలో గల పట్టణ ఆరోగ్య కేంద్రం నందు బుధవారం ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, మలేరియా, ఫైలేరియా సిబ్బందితో సమావేశం నిర్వహించారు. స్క్రబ్ టైఫస్ వ్యాధి లక్షణాలు, ప్రజలు తీసుకోవలసిని జాగ్రత్తలను గురించి వివరించారు. డాక్టర్ వేముల ప్రియాంక మాట్లాడుతూ స్క్రబ్ టైఫస్ వ్యాధి చిన్న చిన్న పురుగులు నల్లులు, కుట్టడం వలన ఈ వ్యాధి వస్తుందని అన్నారు. ఇది ఓరియంటియా సుత్సుగాముషి అనేటటువంటి పరాన్నజీవి వలన వ్యాప్తి చెందుతుందని అన్నారు. ఈ వ్యాధి ఎక్కువగా పొలాలు అడవులు గ్రామాలలో ఉండే గడ్డిచేలు వంటి సమీప ప్రాంతాలలో నివసించే వారికి వచ్చే అవకాశం ఉందని అన్నారు. ఈ పురుగు కరచినప్పుడు 6 నుండి 21 రోజులకి శరీరంపై దద్దుర్లు రావడం, జ్వరం దగ్గు తలనొప్పి కండరాల వాపు వంటి లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. స్క్రబ్ టైఫస్ వ్యాధి నిర్ధారణకు గుంటూరు జిల్లా వైద్యశాలలో రక్తపరీక్షలు చేయడం ద్వారా నిర్ధారించబడుతుందని తెలిపారు. ఆరోగ్య సిబ్బంది ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు క్షేత్రస్థాయిలో ఇంటింటికి తిరిగి వ్యాధిపట్ల ప్రజలకు అవగాహన కల్పించి ఎవరికైనా స్క్రబ్ టైఫస్ వ్యాధి లక్షణాలు కనిపించినట్లయితే వారు సకాలంలో చికిత్స చేయించుకునే విధంగా చూడాలని కోరారు కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారులు శ్రీకంఠ ఉమాకాంత్, వంగలపున్నారెడ్డి, ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి, దీపాల శ్రీనివాసరావు, వేణుగోపాలరావు, ఆశా వర్కర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంట్రాక్టర్ల బకాయిలు చెల్లించాలి

విశాలాంధ్ర-మంగళగిరి : కొలనుకొండ బైపాస్ రోడ్డు వెంబడి ఉన్న స్టేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్(సబ్కా) కార్యాలయంలో బుధవారం అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలలో ప్రభుత్వ పనులు చేస్తున్న కాంట్రాక్టర్ల సమావేశం జరిగింది. సమావేశానికి అసోసియేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ కూచిపూడి శివకుమార్ అధ్యక్షత వహించారు. సమావేశాన్ని ఉద్దేశించి అసోసియేషన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ కొండా రమేష్ మాట్లాడారు. మున్సిపాలిటీలలో సుమారు మూడు, నాలుగు సంవత్సరాల నుంచి ఆయా పట్టణాల అభివృద్ధికి కాంట్రాక్టర్లు పెట్టిన పెట్టుబడి బకాయి నగదు బిల్లుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. ప్రభుత్వం డి లింకింగ్ విధానం తీసుకుకొచ్చినప్పటికీ ఇప్పటి రెవిఎన్యూకు నాలుగేళ్ల క్రితం కాంట్రాక్టర్లు చేసిన పనులకు సరితూగడం లేదన్నారు. నిధి పోర్టల్‌లో కొంతమంది కాంట్రాక్టర్లు అప్‌లోడ్ చేసిన వారికే పేమెంట్లు జరుగుతున్నాయని, పాతవారికి జరగటం లేదన్నారు. మున్సిపాలిటీలలో పనిచేసే కాంట్రాక్టర్లు చిన్న మధ్యతరగతి కాంట్రాక్టర్లని, వారి సమస్య పరిష్కరిస్తే అభివృద్ధి పనులు ఊపందుకుని, ప్రభుత్వానికి కూడా మంచి పేరు వస్తుందన్నారు. కాంట్రాక్టర్లు పాత పెట్టుబడులు రాకపోవడంతో కొత్త పనులకు పెట్టుబడి పెట్టే పరిస్థితుల్లో లేరన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కాంట్రాక్టర్లకు సుమారు రూ.2 వేల కోట్లు బకాయిలు చెల్లించాలన్నారు. ప్రభుత్వం కాంట్రాక్టర్ల సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. డిప్యూటీ కోఆర్డినేటర్ సాధురావు, అసోసియేషన్ నాయకులు జీవీఆర్ నాయుడు, వి.శ్రీనివాసరావు, ఏ.సునీల్ కుమార్, కె.వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

తండా గ్రామాలలో పొలం పిలుస్తుంది

విశాలాంధ్ర - వినుకొండ : వినుకొండ మండలంలోని కొప్పుకొండ , కొప్పుకొండ తండా గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా మండల వ్యవసాయ అధికారి జీ.వరలక్ష్మి మాట్లాడుతూ. రైతులు పంట నమోదు చేయించుకొని, తాను పండించిన వరి ధాన్యాన్ని, ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా కనీస మద్దతు ధరకు అనగా గ్రేడ్ ఏ రకము క్వింటాలు రూ:2389లు, సాధారణ రకం క్వింటాలు రూ:2369 లు , 75 కేజీలు గ్రేడ్ ఏ రకం రూ:1792 లు సాదారణ రకం 75 కేజీలు రూ. 1777లు, నాణ్యత ప్రమాణం ఉన్నట్లయితే ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా విక్రయించుకోవచ్చని అన్నారు.

ఇనాం భూములు, మిగులు భూములు నిరుపేదలకు చెందేల చూడాలి

విశాలాంధ్ర-వినుకొండ: వినుకొండ మునిసిపల్ ఆఫీసులో జరిగిన రెవెన్యూ సదస్సులో బొల్లాపల్లి మండలం గుమ్మనంపాడు, ఈపూరు మండలం అంగలూరు, వినుకొండ మండలం శివాపురం, నూజెండ్ల మండలం కొండ్రప్రోలు, వి అప్పాపురం తదితర గ్రామాల్లో ఇనాం భూములు, మిగులు భూములు అర్హులైన నిరుపేదలకు ఇవ్వాలని కోరారు. రెవెన్యూ అధికారులు పెత్తందారులతో కుమ్మక్కై పేదలకు అన్యాయం చేసే అవకాశం ఉందని, దీనిపై ప్రభుత్వం అప్రమత్తంగా ఉండి నిరుపేదలకు న్యాయం చేయాలని బుధవారం అర్జీ అందించారు. ఈ కార్యక్రమంలో పిడియం రాష్ట్ర నాయకులు వై వెంకటేశ్వరరావు, ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి రెడ్డి బోయిన ప్రసన్నకుమార్, మాల మహానాడు నాయకులు విజయ్, ఏపీ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి కోట నాయక్, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు కొమతోటి పొలు, పిడియం నాయకులు షేక్ మస్తాన్వలి, జి. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి మార్చి 2026 నాటికి నిపుణ్ లక్ష్యాలను సాధించాలి

విశాలాంధ్ర, తెనాలి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రతి విద్యార్థి మార్చి 2026 నాటికి నిపుణ్ లక్ష్యాలను సాధించడానికి గ్యారంటీడ్ ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసి ప్రోగ్రాం ప్రవేశపెట్టిందని తెనాలి మండల విద్యాశాఖాధికారులు ఎం.లక్ష్మీనారాయణ, వి.జయంతిబాబు తెలిపారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో తెనాలి మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఎస్సీఈ ఆర్టీ ద్వారా తయారు చేయబడిన ఎఫ్ఎల్ఎన్ 75 డేస్ యాక్షన్ ప్లాను అన్ని ప్రాథమిక పాఠశాలలు ఖచ్చితంగా అమలు చేయాలని, ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులందరూ ఒకటి నుండి ఐదు తరగతుల విద్యార్థుల ప్రాథమిక సామర్థ్యాలను బలోపేతం చేసేందుకు షెడ్యూల్ విధిగా పాటించాలని తెలిపారు. నూరుశాతం పదవ తరగతి విద్యార్థులు ఉత్తీర్ణత సాధించేలా 100 డేస్ యాక్షన్ ప్లాన్ రూపొందించడం జరిగిందని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సక్రమంగా అమలు జరిగేలా పర్యవేక్షించాలన్నారు. సమావేశంలో మండలంలోని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.కరిముల్లా, శ్రీధర్‌బాబు, పాల్గొన్నారు.